



మానేరు
# జనత®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..



21.3.2026
శనివారం Saturday
సంపుటి (Volume): 10
సంచిక (Issue) : 330
పేజీలు : 8
Pages : 8
వెల : 2
Published from : Karimnagar


# ₹3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

## అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

- రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు
- మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లు
- ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు
- 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా
- జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయింపు
- విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయింపు
- వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు
- విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు
- పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు
- పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు
- విద్యా శాఖకు రూ.26,674 కోట్లు
- వైద్య శాఖకు రూ.13,679 కోట్లు
- కార్మిక శాఖకు రూ.998 కోట్లు
- మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు
- ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు,
- ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు
- బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు
- మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు
- ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు
- యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు
- మహాలక్ష్మీ పథకం.. రూ.4,305 కోట్లు
- ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు,
- చేయూత పథకం.. రూ.14,861 కోట్లు,
- రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు





**2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. రూ. 3,24,234 కోట్లతో బడ్జెట్ ను ఆయన సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాము పాలకులం కాదని, ప్రజా సేవకులమని చెప్పారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని తాము సరిదిద్దుతున్నామని చెప్పారు.**

**జనతా న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బ్జడెట్‌లో 'ప్రజా క్షేమం సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌళిక సదుపాయాలు తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. 'మేం పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం' అని భట్టి విక్రమార్క తెలిపారు.రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లోనే

మిగతా 2 లో



### బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు... ప్రగల్భాలు

అప్పులకోసం చేసే ప్రయత్నాలే ఎక్కువ

బడ్జెట్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

.. వివరాలు 2లో



### బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం

ఆరు గ్యారెంటీలకు సమాధి కట్టారు

మహిళల పెన్షన్‌పై మాట్లాడని బడ్జెట్

భట్టి కేటాయింపులపై హరీష్ రావు పెదవివిరుపు

.. వివరాలు 2లో

### ఎస్.ఎల్.బి.సి ఇన్‌లెట్ తవ్వకాల పునరుద్ధరణ

మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి



ప్రతిష్ఠాత్మక ఎస్.ఎల్.బి.సి ఇన్‌లెట్ తవ్వకాల పునరుద్ధరణ పనులు ప్రారంభం అయ్యాయని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే దేవరకొండ నుండి ఔట్‌లెట్ పనులు ప్రారంభం అయిన నేపధ్యంలో ఇప్పుడు పనులు కుడా ప్రారంభమయిన నేపద్యంలో ఎస్.ఎల్.బి.సి తవ్వకాలు వేగవంతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు.



## ఆరు గ్యారెంటీలపై నిలదీస్తూనే ఉంటాం

### గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

### ప్లకార్డులతో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శన

03

ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాల్సిందేనని స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు.



03

## అంతర్జాతీయ ప్రమాణాలతో విపత్తుల శిక్షణా కేంద్రం

### డిజాస్టర్ మేనేజిమెంట్‌పై మంత్రి పొంగులేటి సమీక్ష

అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శిక్షణా కేంద్రాన్నిఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై చట్టప్రకారమే ముందుకు

### హరీష్ రావుకు ట్యాపింగ్‌లో ఊరట అబద్ధం

- పదో తరగతి పరక్షలు లేకుండా 12 తరగతులు
- తెలంగాణ విద్యారంగంలో కీలక మార్పులకు కసరత్తులు
- కమిటీ అధ్యయనం తరవాత విస్తృతస్థాయిలో ప్రజాభిప్రాయం
- మేం వచ్చాక రూ.3.47 లక్షల కోట్లు అప్పులు చేశాం
- రూ.3.30 లక్షల కోట్లు గత ప్రభుత్వం అప్పలకు చెల్లించాం
- కెసిఆర్‌ను గృహనిర్బంధం చేసిన కేటీఆర్, హరీష్ రావు
- హిల్టు టీడీఆర్ భూ బదలాయింపులపై ఎలాంటి విచారణకైనా సిద్ధం
- డ్రగ్స్‌పై నోరుమెదపని బిజెపి, బిఆర్ఎస్ నేతలు
- మీడియతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



03

ఫోన్ ట్యాపింగ్ విషయంలో చట్టప్రకారమే ముందుకు వెళ్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్‌రావు అందుబాటులో లేకపోవడంతో దర్యాప్తు 20 నెలలు ఆలస్యమైందన్నారు. ఇందులో అరెస్ట్‌లు తప్పవని కూడా అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ దొరికినా.. భాజపా నేతలు మాట్లాడటం లేదని, బీఆర్ఎస్, భాజపా కలిసి ఉ న్నారనేందుకు ఇదే నిదర్శనమని చెప్పారు. ఇకపోతే పదో తరగతి పరీక్షలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.

# రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

## బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు... ప్రగల్భాలు

**అప్పులకోసం చేసే ప్రయత్నాలే ఎక్కువ**

**బడ్జెట్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**



**హైదరాబాద్,మార్చి 20 :** అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప బడ్జెట్‌లో ఒరిగిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదాయాన్ని పండబెట్టి.. అప్పుల కోసం అర్రులు చాచే బ్జడెట్ ఇది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ తీవ్రంగా విమర్శించారు. 'మోసం.. దగా.. ప్రజా వంచన బ్జడెట్ ఇది' అంటూ వ్యాఖ్యలు చేశారు.మరో రూ.లక్ష కోట్ల అదనపు అప్పు భారం ప్రజలపై మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గు చేటని అన్నారు. రాష్టాన్ని భ్రష్టుపట్టించడంలో కాంగ్రెస్ హ్యాట్రిక్ కొట్టిందని అన్నారు. కేంద్రంపై ఆధారపడటం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకేమీ చేయలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రైతు భరోసా నిధులు రెండు విడతలు ఎగ్గొట్టినట్లేనా అని కేంద్రమంత్రి ప్రశ్నించారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నోట్లో మళ్లీ మట్టి కొట్టారని ఆరోపించారు. 'మహిళలను మళ్లీ వంచించారు... తులం బంగారం తుస్.. రూ.2,500లు నిల్' అని అన్నారు. అవ్వాతాతల నోట్లో మట్టి కొట్టారని.. రూ.4 వేల పెన్షన్ పెంపు గురించి ఊసే లేదని విమర్శించారు. నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని.. బ్జడెట్‌లో నిరుద్యోగ భృతి అంశమే లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు అంటూ ప్రకటించినా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. ఆరు గ్యారంటీలకు పాడె కట్టే బ్జడెట్ ఇదని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీకి కేటాయింపుల కంటే గత బకాయిలే ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. విద్యకు 16 శాతం నిధులు కేటాయించాలని విద్యాశాఖ కమిషన్ ప్రతిపాదించినా 8 శాతానికే పరిమితం చేశారని బండి సంజయ్ విమర్శించారు. దేవాదాయ శాఖకు గత బ్జడెట్‌లో రూ.190 కోట్లు కేటాయించినా ఈసారి ప్రస్తావనే లేదని అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు కంటి తుడుపు కేటాయింపులు మాత్రమే ఇచ్చారని తెలిపారు. 56 శాతం బీసీ జనాభాకు కేవలం 4 శాతం మాత్రమే కేటాయింపులు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కూడా బ్జడెట్‌లో అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. మైనారిటీలకు గతేడాది కంటే ఎక్కువ నిధులు కేటాయించడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని ఆర్థిక మంత్రి చెప్పడం సిగ్గు చేటని విమర్శించారు. దావోస్, గ్లోబల్ సమ్మిట్ పేరుతో వచ్చిన పెట్టుబడుల వివరాలు వెల్లడించే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. రెండేళ్లలో దిగిపోయే ప్రభుత్వమే కదా అని.. ఇష్టారాజ్యంగా అప్పులు చేస్తున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ చేసిన అప్పుల భాగోతంపై పూర్తి స్థాయి విచారణ చేపడతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

## ఆరు గ్యారెంటీలకు మంగళం

**అంకెల గారడీతో బురిడీ కొట్టిచారు : మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**



**నిజామాబాద్,మార్చి 20 :** తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారడీగా ప్రజలను మోసం చేసేదిగా ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. బడ్జెట్‌తో తో ప్రజలకు ఒరిగేది శూన్యమని పేర్కొన్నారు. మహిళలు,పేద ప్రజలను, నిరుద్యోగులను వంచించిన బ్జడెట్ అని ఆరోపించారు. ఆరు గ్యారంటీలకు మంగళం పాడిన బడ్జెట్ అని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే స్కీమ్‌లకు సరైన కేటాయింపులు లేవని, అవినీతి అవకాశాలు ఉన్న ప్రాజెక్టులకు భారీ నిధులు కేటాయించారని వెల్లడించారు.గత సంవత్సరం బడ్జెట్ అంచనాలను ఈ ప్రభుత్వం అందుకోలేక పూర్తిగా విఫలమైందని ఇప్పటికే స్పష్టమైందని అన్నారు. అయినా కూడా మళ్లీ అదే విధంగా అంకెల మాయాజాలంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని అన్నారు. కోటి 58 లక్షల మహిళలకు ఇస్తానన్న రూ. 2,500 చేయూత పథకం ప్రస్తావనే లేదు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు పెన్షన్‌ను రూ. 4 వేలకు పెంపు కేటాయింపులు లేవు.తులం బంగారం హామీ పూర్తిగా మర్చిపోయారు.జాబ్ క్యాలెండర్‌ను పూర్తిగా విస్మరించారని పేర్కొన్నారు. రైతు భరోసా పేరుతో హామీలు ఇచ్చినా, ఇప్పటివరకు మూడు పంటలకు ఎగ్గొట్టారని,ఆచరణ కు సాధ్యం కానీ రాజీవ్ యువవికాసానికి మాత్రం బ్జడెట్ లో ప్రతి సారి కేటాయింపులు చేస్తూ వస్తున్నారని ఆరోపించారు.ఈ ప్రభుత్వానికి భూములపై ఉన్న ప్రేమ, ప్రజలకు ఇచ్చిన హామీలపై లేదని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. అటు శాసనమండలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ అంటే అంకెల చుట్టూ తరిగడం కాదని, అభివృద్ధి సంఖ్యలను ఆవిష్కరించ డమని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా తాము చేస్తున్న కృషికి బడ్జెట్ తార్కాణమని, గత రెండేళ్ల అభివృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. మొత్తం బడ్జెట్.. రూ.3,24,234 కోట్లు కాగా, అందులో రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లుగా చూపారు. బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే.. 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటాయించారు. బడ్జెట్ లో 5 కీలక రంగాలకు భట్టి ప్రాధాన్యతనిచ్చారు. వ్యవసాయం, రైతు సంక్షేమం రూ. 23,179 కోట్లు కేటాయించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా, పంట బీమా, రుణమాఫీ పథకాలకు తెలంగాణ బడ్జెట్లో అగ్రతాంబూలం ఇచ్చారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారించారు. సర్కారు విద్యారంగానికి భారీగా నిధులు కేటాయించింది. విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకుల పాఠశాలల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీతో యువతకు ఉపాధి కల్పించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు భారీగా నిధులు కేటాయించారు. ప్రజా పాలన – ఆరు గ్యారెంటీలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఆరు గ్యారెంటీల అమలుకు అవసర మైన నిధులను పుష్కలంగా కేటాయించారు.. మౌలిక సదుపాయాలకు గాను మూలధన వ్యయం రూ. 47,267 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలనలో ఆగిపోయిన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టారు. సామాజిక భద్రత లోబీమా పథకాలను చేర్చారు. ప్రతి పేద కుటుంబానికి ధీమా కల్పించేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం' కింద రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం ఈ బడ్జెట్‌లో ఒక కీలక అడుగుగాభావించాలి. జూన్ 2 నుంచి ఇందిరమ్మ



కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేస్తారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రకటించారు. ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు అల్పాహారం అందిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం. ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు అందచేస్తారు. ఐటీఐ, ఏటీసీల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ.2 వేల ఉపకారవేతనం ఇస్తారు. రూ.73,383 కోట్ల కొత్త రుణాలకు ప్రతిపాదన చేపట్టారు.. కేటాయింపులను పరిశీలిస్తే.. వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు, విద్యా శాఖకు రూ.26,674 కోట్లు, వైద్య శాఖకు రూ.13,679 కోట్లు, కార్మిక శాఖకు రూ.998 కోట్లు, మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు, పర్యాటక రంగానికి రూ.1,224 కోట్లు, ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు, బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు, మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు, కల్యాణ లక్ష్మి పథకం.. రూ.3,683 కోట్లు, ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు, యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు, ఉస్మానియా యూనివర్సిటీ కి రూ.వెయ్యి కోట్లు, మెట్రో రైలు ఫేజ్–2.. రూ.600 కోట్లు, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ పథకం.. రూ.723 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ.. రూ.1143 కోట్లు, గృహజ్యోతి పథకానికి రూ.2,080 కోట్లు, వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్.. రూ.3500 కోట్లు, మహాలక్ష్మి పథకం.. రూ.4,305 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు, చేయూత పథకం.. రూ.14,861 కోట్లు, రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు, ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటయిస్తున్నట్లు భట్టి ప్రకటించారు.

## బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

**అమ్మవారి గుడిలో భట్టి పూజలు**



**హైదరాబాద్,మార్చి20 :** అసెంబ్లీలో బడజ్ఎట్ ప్రవేశ పెట్టడానికి ముందు తెలంగాణ కేబినేట్ బడ్జెట్‌ను ఆమోదించింది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో మంత్రివర్గం సమావేశం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో.. రాష్ట్ర బ్జడెట్ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం మధ్యాహ్నం శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. శాసనమండలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రవేశపెట్టారు. అంతకుముందు బడ్జెట్ ప్రతులను తీసుకుని డిప్యూటి సిఎం భట్టి సచివాలయ ప్రాంగణంలోని అమ్మవారి గుడిలో పూజలు నిర్వహించారు.

## విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త

**ఇంటర్‌లో బ్రేక్‌ఫాస్ట్ పథకం**

**హైదరాబాద్,మార్చి20 :** విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం తీపికబురు చెప్పింది. రాష్ట్రంలోని ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు అందరికి బ్రేక్ పాస్ట్ పథకాన్ని అందిస్తామని ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. బడ్జెట్‌లో ఈ ప్రతిపాదనలను ఉంచారు. అలాగే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకుని వస్తున్నామన్నారు. ఈ పథకాలను 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నట్లు వివరించారు. శుక్రవారం తెలంగాణ అసెంబ్లీలో ఈ ఏడాది వార్షిక బడ్జెను ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేశారు. దివ్యాంగ, శారీరక వైకల్య విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్‌డ్ వాహనాల పంపిణీ చేస్తామని తెలిపారు. సంక్షేమ స్కూళ్లలో వసతుల మెరుగుకు చర్యలు చేపడతామన్నారు. అందుకోసం రూ.100 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ుాష్ట్రంలోని 57 పాలిటెక్నిక్ కాలేజీలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పాలిటెక్నిక్ కాలేజీల్లో 15 కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. అలాగే స్కిల్ యూనివర్సిటీని విద్యా శాఖ పరిధిలోకి తీసుకు వస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రీ–ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు వారానికి మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావతో కూడిన నాణ్యమైన అల్పాహారం అందిస్తారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సైతం ఇకపై మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తారు. ుాష్ట్ర యువతకు విదేశాలలో సురక్షితమైన ఉపాధి, భాషా నైపుణ్యాలు, వీసా మార్గదర్శకత్వం అందించడానికి ఈ కొత్త ప్రోగ్రాం ప్రారంభిస్తారు. ఇంటర్మీడియట్ చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు 'రెట్రో ఫి÷-టటెడ్ మోటరైజ్డ్' వాహనాలను పంపిణీ చేయాలని నిర్ణయించారు.

# బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం

**ఆరు గ్యారెంటీలకు సమాధి కట్టారు**

**మహిళల పెన్షన్‌పై మాట్లాడని బడ్జెట్**

**పేదలపట్ల చిత్తశుద్ధి లేని బడ్జెట్ ఇది**

**భట్టి కేటాయింపులపై హరీష్ రావు పెదవివిరుపు**



హైదరాబాద్,మార్చి20 : తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్‌రావు పెదవి ుారిచారు. ఇదొక ఝూటా బ్జడెట్ అని, బోగస్ బడ్జెట్ అని ఆయన మండిపడ్డారు. ఈ బడ్జెట్‌తో ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను, ఆర్టీసీ కార్మికుల సమస్యలను, నిరుద్యోగల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చిన పించన్ పెంపు హామీలను కూడా సర్కారు మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇందులో సకలజనుల దక్కింది గుండు సున్నా తప్ప ఏమీ లేదని హరీశ్‌రావు విమర్శించారు. అంకెలగారడీ, మాటల గారడీ తప్ప ప్రభుత్వానికి పేదలపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదనే విషయం ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు అభయహస్తమని హామీ ఇచ్చారని, ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా రిక్తహస్తమే మిగిల్చారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లు కాలేదుగానీ మూడున్నర లక్షల కోట్లు అప్పులు చేసిందని, తెచ్చిన ఆ అప్పుతో ఏం చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో రాష్టాన్ని అగ్రస్థానంలో నిలబెడితే.. కాంగ్రెస్ తన రెండున్నరేళ్ల పాలనలో వెనుకపడేసిందని హరీశ్‌రావు విమర్శించారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా భట్టి అంబేద్కర్ సూక్తులు, రాజ్యాంగ విలువలను వ్లలెవేశారని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనుక కూసోబెట్టుకుని రాజ్యాంగ విలువల గురించి ఆయన మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క గోరీ కట్టారని దెప్పిపొడిచారు. ఈ బ్జడెట్‌ను చూస్తే ఎన్నికల హామీలపై కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదనే విషయం అర్థమైందని అన్నారు. గతం కంటే 20పేజీలు పెంచారు తప్ప.. హామీలకు కేటాయింపులు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి.. అసెంబ్లీ సాక్షిగా అబద్దం చెప్పారని ధ్వజమెత్తారు. సీఎం ప్రజలకే కాదని.. ఎమ్మెల్యేలకు సైతం అందుబాటులో ఉండటం లేదని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో 3లక్షల పింఛన్లు కట్ చేసి.. 2లక్షల కొత్త పెన్షన్లు ఇస్తామంటున్నారని అన్నారు. కోటీశ్వరులు సంగతి అటుంచి.. మొదట మహిళలకు ఇస్తామన్న రూ. 2,500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్, ఇందిరమ్మ పేర్లతో అమలవుతోన్న స్కీంలకు సైతం కేటాయింపులు ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్‌ది.. అభయ హస్తం కాదని.. రిక్త హస్తమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది మూడు ముక్కలాట తప్ప.. విజన్ లేదని దెప్పిపొడిచారు. బ్జడెట్‌లో అన్నివర్గాలకు మొండి చెయ్యి చూపారని ఆగ్రహించారు. మూడున్నర లక్షల కోట్లు అప్పులు తెచ్చి.. రేవంత్ చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సచివాలయం, కాళేశ్వరం, చెక్ డ్యాంలు కట్టామని ప్రస్తావించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను వెనుక కూర్చోపెట్టుకుని భట్టి.. రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహించారు. కాంగ్రెస్ హయాంలో స్కాంలు తప్ప.. స్కీంలు లేవని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మేడారం టెండర్లలో స్కాం జరిగిందని మంత్రి బిడ్డ స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. గురుకుల పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టలేని సీఎం రేవంత్‌రెడ్డి.. ఇప్పుడేమో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంటున్నారని దెప్పిపొడిచారు. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వానివి కట్టుకథలని విమర్శించారు. అక్రమ సంపాదన దాచుకోవటానికే ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మూడుసార్లు రైతుబంధు ఎగొట్టినందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పాలన గాడి తప్పటం వలనే తలసరి ఆదాయం తగ్గిందని అన్నారు. పారిశ్రామికవేత్తలకు తుపాకులు పెట్టి మాముళ్లు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి యాదాద్రిని మూసేస్తామంటే.. భట్టి ఏమో యాదాద్రి తెలంగాణకు గర్వకారణమని అంటున్నారని అన్నారు. సింగరేణి గురించి కాంగ్రెస్‌కు మాట్లాడే హక్కు లేదన్నారు. సింగరేణిని కుంభకోణాల గనిగా మార్చారని హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**చెవిలో పూలు పెట్టిన భట్టి బడ్జెట్**

బడ్జెట్ మొత్తం మోసమని, అన్ని వర్గాల ప్రజల చెవిలో కాంగ్రెస్ ప్రభుత్వం పువ్వులు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి విమర్శించారు. బడ్జెట్ మొత్తంలో ఎక్కడ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే అంశమే లేదన్నారు. ఆరు గ్యారంటీల ఊసే తీయలేదని మండిపడ్డారు. కేవలం కుంభకోణాల కోసమే కాంగ్రెస్ సర్కారోళ్లు ఈ బడ్జెట్ పెట్టుకున్నరని ఆరోపించారు. ఈ మేరకు గంగుల కమలాకర్, వివేకానందలో కలసి చెవిలో పూలతో ఆయన మాట్లాడారు. నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై బ్జడెట్‌లో ఎలాంటి అంశం లేదని విమర్శించారు. రైతు భరోసాను ఇచ్చిన మాట ప్రకారం ఈ సారైనా ఎకరానికి రూ.15 వేలకు పెంచుతారని ఆశించామని, కానీ ఊసే తీయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆఖరికి ఆ రూ.12 వేల చొప్పున కూడా ఎప్పుడు ఇస్తారో చెప్పలేదని ధ్వజమెత్తారు. రైతులకు ఏడాదికి రూ.12 వేల అంశం కూడా ఉత్తమాటగానే మిగిలిపోయిందని విమర్శించారు. ఇక మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల సందర్భంగా రేవంత్‌రెడ్డితోసహా కాంగ్రెస్ నేతలు జోరుగా ప్రచారం చేశారని, కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఆ హామీని నెరవేర్చలేదని జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇది ఆడబిడ్డలను దగా చేయడమేనని మండిపడ్డారు. వృద్ధ్యాప్య పించన్‌లు, వికలాంగ పించన్‌ల విషయంలో కూడా ప్రభుత్వం మాటతప్పిందని విమర్శించారు. వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులు రూ.6 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆగ్రహించారు.

**బడ్జెట్ ప్రతులను చించేసిన బిఆర్ఎస్**

తెలంగాణ అసెంబ్లీలో ఇవాళ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా మోసమని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మండిపడింది. బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు ప్రతులను చింపిపారేశారు. అనంతరం సభ నుంచి వాకౌట్ చేశారు. దాంతో అసెంబ్లీలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక

బ్జడెట్‌కు నిరసనగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బ్జడెట్ ప్రసంగం ప్రారంభించగానే.. బీఆర్ఎస్ సభ్యులు వినూత్న రీతిలో తమ నిరసన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ప్రజలను 'చెవిలో పూలు' పెట్టి మోసం చేస్తోందంటూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ చెవుల్లో పూలు పెట్టుకుని సభ నుంచి బయటికి వచ్చారు. ముందుగా బ్జడెట్ ప్రసంగం మొదలవగానే.. ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. ముఖ్యంగా 'ఆరు గ్యారంటీల' అమలు తీరుపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం సభ నుంచి బయటికి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ఎంట్రీ వద్దకు చేరుకుని ధర్నాకు దిగారు.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
శనివారం 21 మార్చి 2026


# ఫోన్ ట్యాపింగ్‌పై చట్టప్రకారమే ముందుకు

**హరీష్ రావుకు ట్యాపింగ్‌లో ఊరట అబద్ధం**

**పదో తరగతి పరక్షలు లేకుండా 12 తరగతులు**

**తెలంగాణ విద్యారంగంలో కీలక మార్పులకు కసరత్తులు**

**కమిటీ అధ్యయనం తరవాత విస్తృతస్థాయిలో ప్రజాభిప్రాయం**

**మేం వచ్చాక రూ.3.47 లక్షల కోట్లు అప్పులు చేశాం**

**రూ.3.30 లక్షల కోట్లు గత ప్రభుత్వం అప్పలకు చెల్లించాం**

**కెసిఆర్‌ను గృహనిర్బంధం చేసిన క ఎటిఆర్, హరీష్ రావు**

**హిల్టు టీడీఆర్ భూ బదలాయింపులపై ఎలాంటి విచారణకైనా సిద్దం**

**డ్రగ్స్‌పై నోరుమెదపని బిజెపి, బిఆర్ఎస్ నేతలు**

**మీడియతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,మార్చి 20 :** ఫోన్ ట్యాపింగ్ విషయంలో చట్టప్రకారమే ముందుకు వెళ్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్‌రావు అందుబాటులో లేకపోవడంతో దర్యాప్తు 20 నెలలు ఆలస్యమైందన్నారు. ఇందులో అరెస్టులు తప్పవని కూడా అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ దొరికినా.. భాజపా నేతలు మాట్లాడటం లేదని, బీఆర్ఎస్, భాజపా కలిసి ఉన్నారనేందుకు ఇదే నిదర్శనమని చెప్పారు. ఇకపోతే పదో తరగతి పరీక్షలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఇకపై పదో తరగతి పరీక్షలు లేనట్లే'నని చెప్పారు. ప్రస్తుతం.. దేశమంతా ప్లస్ 2 విధానం అమల్లో ఉందని ప్రస్తావించారు. తమది వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఫార్ములా ఈ-కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చట్టప్రకారమే ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము తొందరపడితే టెక్నికల్ రీజన్స్‌తో కోర్టు తిరస్కరించే ప్రమాదముందని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో న్యాయస్థానంలో ఊరట లభించలేదన్నారు. చక్రధర్ గౌడ్.. హరీశ్‌రావుపై పెట్టిన ఫోన్ ట్యాపింగ్, వేధింపుల కేసులో ఆయనకు రిలీఫ్ లభించిందని ప్రస్తావించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనను విచారణకు రమ్మని నోటీసులిస్తే హాజరవుతానని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణ పూర్తి కాకుండా చర్యలు తీసుకోలేమని అన్నారు. కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారని ఆరోపించారు. అల్లుడు, కుమారుడు కలిసి కేసీఆర్‌ను గృహనిర్బంధం చేశారు. అందుకే ఆయన అసెంబ్లీకి రావడంలేదన్నారు. తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలన్నారు. ఏ గ్యారంటీ ఎప్పుడు అమలు చేయాలో తమ దగ్గర ప్రణాళిక ఉందని సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. బిఆర్ఎస్ నేతలు చెబితే చేయాలని లేదన్నారు. అందుకే వారు అక్కడ ఉన్నారు..మేము ఇక్కడ ఉన్నామని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన చేశారని ఎద్దేవా చేశారు. ఆ తప్పులు తాము చేయలేమన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ. 3.47లక్షల కోట్ల అప్పులు చేశామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులను తీర్చేందుకే తామీ అప్పులు చేయాల్సి వచ్చిందని ప్రస్తావించారు. ఈ 26 నెలల్లో రూ. 3.3 లక్షల కోట్లు కేసీఆర్ హయాంలో చేసిన అప్పుల్నే తమ ప్రభుత్వం తీర్చిందని చెప్పుకొచ్చారు. మేం వచ్చాక రూ. 3.47 లక్షల కోట్లు అప్పులు చేశాం. రూ. 3.30 లక్షల కోట్లు గత ప్రభుత్వం చేసిన అప్పులకు చెల్లించాం. మేం తెచ్చిన అప్పుల్లో కేవలం రూ. 17వేల కోట్లు మాత్రమే వాడుకున్నాం. జాతీయ జీడీపీ కంటే తెలంగాణ జీఎస్‌డీపీ మెరుగ్గా ఉంది. జీఎస్టీ వసూళ్లు గడిచిన 2 నెలల్లో రూ. 4 వేల కోట్లు దాటాయి' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్క ఎకరాకు నీరు ఇవ్వకపోయినా రూ. 44 వేల కోట్ల కాళేశ్వరంపై అప్పు తీర్చామన్నారు. హిల్టు టీడీఆర్ భూ బదలాయింపుల పై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఏ విచారణ కోరినా చేపట్టేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇండస్ట్రీకు చెందిన మొత్తం భూములు అమ్మినా లక్ష కోట్ల రూపాయలు రావని ముఖ్యమంత్రి తెలిపారు. హిల్టులో ఐదు లక్షల కోట్ల రూపాయల అవినీతి ఎలా జరిగిందని ప్రశ్నించారు. మంత్రి అజారుద్దీన్, కోదండరాం ఎమ్మెల్సీ కోసం సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ గవర్నర్‌ను సంప్రదిస్తామని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలను తొలగించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. ఇప్పుడున్న జిల్లాలు మండలాల్లో ప్రస్తుతం ఎలాంటి మార్పులూ ఉండవని ఆయన స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషన్ ఇచ్చిన రిపోర్టును కేకే కమిటీకి రిఫర్ చేశామని పేర్కొన్నారు. భూముల అమ్మకానికి కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని సీఎం స్పష్టం చేశారు. భూములు అమ్మితే వచ్చిన డబ్బులను సొంతానికి వాడుకోవడానికి తాము వ్యతిరేకమన్నారు. మూసీ విషయంలో ఆగేది లేదన్నారు. నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలో ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకుంటామని తెలిపారు. ఢిల్లీకి ఎన్నిసార్లు వెళ్లానో లెక్కపెట్టిన వాళ్లు తాను ఎన్ని నిధులు తెచ్చానో కూడా లెక్కపెట్టాలని హితవు పలికారు. గాంధీ మనుమడు కూడా ఒక పౌరుడేనని.. ప్రస్తుతం ఆయనా బీఆర్ఎస్ ట్రాప్‌లో పడ్డారని అన్నారు. గాంధీ విగ్రహం పెట్టొద్దని అనడం సరికాదని, గాంధీ దేశానికి ఆదర్శపురుషుడని అన్నారు. డ్రగ్స్ అంశంలో ఇంత జరుగుతుంటే.. బీజేపీ నేతలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలను తిడితే బీజేపీ ఎందుకు మాట్లాడుతోందని నిలదీశారు. ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకే ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారని అన్నారు. తనను సీఎంగా అంగీకరిస్తున్న మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. జీవన్ రెడ్డి అంశాన్ని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చూసుకుంటారన్నారు. ఆపరేషన్ కగార్ కేంద్ర ప్రభుత్వానిది.. తమది కాదని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ విద్యావ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకొస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిపై కమిటీ అధ్యయనం చేస్తోందన్నారు. మార్పులపై కమిటీ నివేదికే ఫైనల్ కాదన్నారు. జాతీయస్థాయి అధ్యయనం తర్వాత మార్పులు తీసుకురాబోతున్నట్లు చెప్పారు.

# ఎస్.ఎల్.బి.సి ఇన్‌లెట్ తవ్వకాల పునరుద్ధరణ

**మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్,మార్చి 20 :** ప్రతిష్టాత్మక ఎస్.ఎల్.బి.సి ఇన్‌లెట్ తవ్వకాల పునరుద్ధరణ పనులు ప్రారంభం అయ్యాయని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే దేవరకొండ నుండి ఔట్‌లెట్ పనులు ప్రారంభం అయిన నేపద్యంలో ఇప్పుడు ఇ÷-లనెట్ పనులు కుడా ప్రారంభమయిన నేపద్యంలో ఎస్.ఎల్.బి.సి తవ్వకాలు వేగవంతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఎస్.ఎల్.బి.సి తో పాటు, డిండి ఎత్తిపోతల పథకం, అచ్చంపేట బ్రాంచ్ కెనాల్ పురోగతిపై ఆయన ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, జాయింట్ సెక్రటరీ కే. శ్రీనివాస్ తదితరులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రెండు వైపులా తవ్వకాలు ప్రారంభం అయినందున ఇకపై నిరంతరాయంగా పనులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత పొడవైన సొరంగ మార్గాంగ నిలువనున్న ఈ ప్రాజెక్ట్ తవ్వకాలలో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు నిబంధనలు కటినంగా పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. తవ్వకాల సమయంలో సొరంగ మార్గం చివరికంటూ గాలి వెలుతురు ప్రసారం అయ్యేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. పనులు పునఃప్రారంభం కావడానికి ముందే 20 మీటర్ల దూరం ఓపెన్ కట్ చేయడంతో పాటు అదనపు భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టినట్లు ఆయన వివరించారు.

ఇప్పటికే తవ్వకాలు ప్రారంభించిన ఔట్ లెట్ తవ్వకాలలో ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించి 20 మీటర్ల దూరం పూర్తి చేశామని ఆయన తెలిపారు. ఏడూ సంవత్సరాలుగా ఔట్ లెట్ పనులు నిలిచి పోయిన విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ 43.93 కిలోమీటర్ల పొడవైన ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గం శ్రీశైలం ఎడమ కాలువ భాగం నుండి మొదలు పెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇది పూర్తి అయితే ప్రపంచంలోనే అత్యంత పొడవైన సొరంగ మార్గంగా ఇది నిలిచి పోతుందన్నారు. అయితే 2025 ఫిబ్రవరిలో దురదృష్టవశాత్తు జరిగిన ఘటనతో పనులు నిలిచి పోయాయన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణకు ఉన్నత స్థాయి కమిటీ నియమించి,కమిటీ సిఫార్సుల మేరకు పునరుద్ధరణ పనులు ప్రారంభించామన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో విపత్తుల శిక్షణా కేంద్రం

**డిజాస్టర్ మేనేజిమెంట్‌పై మంత్రి పొంగులేటి సమీక్ష**



హైదరాబాద్,మార్చి 20 : అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శిక్షణా కేంద్రాన్నిఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం సంబంధిత విభాగాల నుంచి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసుకొని కార్యాచరణ రూపొందించాలని సూచించారు. దీనిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలకు విపత్తు నిర్వహణపై ఒకే విధమైన శిక్షణను అందించడం, శాస్త్రీయ పద్ధతుల ద్వారా ప్రాణ నష్టాన్ని, ఆర్థిక నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించడం, క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా జిల్లాల్లో విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం. విపత్తుల నివారణకు సంబంధించి ఇది ఒక అత్యున్నత పరిశోధన మరియు పాలసీ సపోర్ట్ కేంద్రంగా పనిచేస్తుందని అన్నారు. శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ఫైర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో మంత్రి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడు కేవలం సహాయక చర్యలకే పరిమితం కాకుండా, ముందస్తు సన్నద్ధతతో నష్టాన్ని తగ్గించే లక్ష్యంతో 'స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్' ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. విపత్తుల నిర్వహణలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి కచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్ టైమ్ మానిటరింగ్, సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్‌లు, హైస్పీడ్ బోట్లు వంటివాటిని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దానకిశోర్ , అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమీషనర్ రంగనాథ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి, స్పెషల్ పోలీస్ బెటాలియన్ అడిషనల్ డిజీ సంజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలపై నిలదీస్తూనే ఉంటాం

**గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన**

**ప్లకార్డులతో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శన**



**హైదరాబాద్,మార్చి 20 :** ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాల్సిందేనని స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గన్‌పార్క్ నుంచి అసెంబ్లీకి ర్యాలీకి బయల్దేరి వచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యమని గ్యారంటీ కార్డులు ఇచ్చి భద్రం చేసుకోమన్నారని గుర్తుచేశారు. ఇంతవరకు ఒక్క గ్యారంటీని నెరవేర్చిందని లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజల తరఫున వృద్ధులు, వితంతువుల తరఫున బడ్జెట్ ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. రూ. 2500 మహాలక్ష్మి నిధులు ఎప్పుడిస్తారని నిలదీస్తామని తెలిపారు. కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు నీటిమూటలయ్యాయని విమర్శించారు. బడ్జెట్‌లో రైతులకు, బీసీలకు జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. సంక్రాంతి, ఉగాది గడిచినా రైతు భరోసా పడలేదని అన్నారు. ఉద్యోగాలపై బొంకుతున్న కాంగ్రెస్‌ను అసెంబ్లీలో నిలదీస్తామని తెలిపారు. హామీలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. చట్టసభల్లో చర్చ అంటేనే ప్రభుత్వం లాగు తడుస్తోందని మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనచారి ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలకు అసెంబ్లీలో జవాబు ఇవ్వని పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండటం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తుందని మధుసూదనచారి మండిపడ్డారు. ప్రతిపక్షాలు అడిగిన ఏ ఒక్కదానికీ జవాబివ్వని పరిస్థితి ఉందని విమర్శించారు. మేం లేవ-నెత్తిన అంశలపై పలాయనం చిత్తగించడం కనిపిస్తోందని అన్నారు. ఎగవేతలు, ఎదురుదాడి, అబద్దాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్రలో ఇంత బాధ్యతారాహిత్యమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని అన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని అన్నారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతామని హెచ్చరించారు.

# భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

**మూడు దశల్లో దేవస్తానం అభివృద్ధి పనులు**

**మాస్టర్ ప్లాన్‌పై చర్చించిన మంత్రులు**

హైదరాబాద్,మార్చి 20 : తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, వాకాటి శ్రీహరి అన్నారు. భద్రాద్రిని ఒక అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందని వెల్లడించారు. భద్రాచలం ఆలయ రూపురేఖలను మార్చేలా రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై శుక్రవారం నాడు సచివాలయంలోని మంత్రి కొండా సురేఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రెండు వందల సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని ఆగమ శాస్త్రం ప్రకారం భక్తుల మనోభావాలకు అనుగుణంగా మూడు దశల్లో ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిపైముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన తర్వాత మాస్టర్ ప్లాన్‌కు తుదిరూపునివ్వాలని సమావేశంలో నిర్ణయించారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యేనాటికి భద్రాచలంలో పుష్కర ఘాట్‌తో పాటు మొదటి దశ ఆలయ అభివృద్ధి పనులు పూ-ర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలాన్ని తెలంగాణలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక హబ్‌గా మారుస్తామన్నారు. భద్రాచలం సమీపంలోని రామవరంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గోదావరి పుష్కరాలలో భాగంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన కొరివి వీరభద్రస్వామి దేవాలయం, మల్లూరు లోని నరసింహాస్వామి దేవాలయాలను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయిక్,ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.





# మధ్యప్రాచ్యంలో తగ్గని ఉద్రిక్తతలు

## అమెరికా ,ఇజ్రాయిల్‌లకు మద్దతు ఇస్తే దాడులు తప్పవు

## గల్ఫ్ దేశాలకు ఇరాన్ గట్టి హెచ్చరికలు

**టెహ్రాన్,మార్చి20 :** మధ్యప్రాచ్యంలో యుద్ధ ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరిన తరుణంలో, ఇరాన్ తన పొరుగు దేశాలకు కీలక విజ్ఞప్తి చేస్తూనే పరోక్ష హెచ్చరికలు జారీ చేసింది. తమపై దాడులు చేయడానికి అమెరికాకు, ఇజ్రాయెల్‌కు తమ భూభాగాలను లేదా సైనిక స్థావరాలను ఉపయోగించుకోనివ్వవద్దని పశ్చిమాసియా దేశాలను ఇరాన్ కోరింది. ప్రస్తుత సంక్షోభానికి ప్రాంతీయ దేశాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలే ముఖ్య కారణమని ఇరాన్ విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ స్థావరాల నుంచే తమపై దాడులు జరుగుతున్నాయని ఇరాన్ ఆరోపిస్తోంది. ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టాల ప్రకారం.. ఏ దేశం కూడా తన భూభాగాన్ని వేరొక దేశంపై దాడి చేయడానికి మూడవ పక్షానికి ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఇవ్వకూడదని ఇరాన్ గుర్తు చేసింది. అమెరికా దాడులకు సహకరించే లేదా సౌకర్యాలు కల్పించే దేశాలను కూడా దురాక్రమణలో భాగస్వాములుగానే పరిగణిస్తామని, అటువంటి స్థావరాలు తమకు 'లక్ష్యాలు' అవుతాయని ఇరాన్ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయ్ హెచ్చరించారు. తమ సార్వభౌమాధికారంపై దాడులు జరిగితే, అంతర్జాతీయ చట్టాల ప్రకారం తమను తాము రక్షించుకునే హక్కు తమకు ఉందని ఇరాన్ స్పష్టం చేసింది. సౌదీ అరేబియా వంటి దేశాలు చేస్తున్న వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని, ఈ ప్రాంతంలో అస్థిరతకు అమెరికా, జియోనిస్ట్ (ఇజ్రాయెల్) శక్తులే కారణమని ఇరాన్ విమర్శించింది.

# ముగిసిన రంజాన్ ఉపవాసాలు

## నేడు పవిత్ర రంజాన్ పండగ

**హైదరాబాద్,మార్చి20 :** పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. చివరి శుక్రవారం దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. గురువారం నెలవంక దర్శనం లేకపోవడంతో శుక్రవారం నెలవంక ఆధారంగా శనివారం రంజాన్ పండగను నిర్ణయించారు. దీంతో నెల రోజుల ఉపవాస దీక్షలను విరమించి పండగను జరుపకోబోతున్నారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో 9వ నెల అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండి ప్రార్థనలు ఆచరించారు. ఖురాన్ పఠించారు. ముఖ్యంగా ఈ మాసంలో దానధర్మాలు విరివిగా చేస్తారు. పవిత్ర ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ఆత్మ పరిశీలనకు, స్వీయ క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు. ఇలా నెల రోజుల ఉపవాసాల ఆనంతరం నెలవంక కనిపించిన తర్వాత ఈద్ అల్ ఫితర్ అంటే రంజాన్ పండుగ జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే అతిముఖ్యమైన పండుగల్లో రంజాన్ అత్యంత ప్రధానమైనది. ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో రంజాన్ పండుగను ఆచరించారు. ముస్లిం ఆచరించే చంద్రమాన క్యాలెండర్‌లో రంజాన్ లేదా రమాదన్ అనేది తొమ్మిదో నెల. ఈ రంజాన్ పండుగ ఆధ్యాత్మిక చింతన, దానధర్మాలు, క్రమశిక్షణ వంటి వాటికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని ముస్లిం పండితులు చెబుతారు. సాధారణంగా సౌదీ అరేబియాలో నెలవంక కనపించిన తర్వాతి రోజు భారత్‌లో రంజాన్ మాసంప్రారంభం కావడం అనేది ఆనవాయితీగా వస్తోంది. ఇక రంజాన్ పండుగ మార్చి 20 తేదీన నెలవంక దర్శనం ఆధారంగా జరుపుకుంటున్నారు.

# మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యం

## డాలర్‌తో రూపాయి మారకం 93.15 కు చేరిక

**న్యూఢిల్లీ,మార్చి20 :** మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ శుక్రవారం ట్రేడింగ్ ఆరంభంలో రికార్డు స్థాయిలో పతనమైంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తొలిసారిగా 93.15 వద్దకు చేరింది. గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చడం రూపాయి మారకం విలువపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇక బ్రెంట్ క్రూడ్ ధర ప్రస్తుతం బ్యారెల్ 100 డాలర్లకు పైనే కొనసాగుతోంది. ముడి చమురు సరఫరాలో అంతరాయాలు సుదీర్ఘకాలంపాటు కొనసాగుతాయన్న భయాలు బ్రెంట్ క్రూడ్ ధరలు పైకి ఎగబాకేలా చేస్తున్నాయి. చమురు ధరలు పెరిగే కొద్దీ డాలర్‌కు డిమాండ్‌కు పెరిగి రూపాయి విలువపై ప్రతికూల ప్రభావం పడుతోందని నిపుణులు చెబుతున్నారు. మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు స్టాక్ మార్కెట్‌పైనా తీవ్ర ప్రభావం చూపించాయి. గురువారం గ్లోబల్ మార్కెట్స్‌లో ఇన్వెస్టర్లు అమ్మకాలకు తెగబడటంతో సూచీలు కుప్పకూలాయి. డాలర్‌పై పెట్టుబడులు పెరగడంతో అమెరికన్ కరెన్సీ మరింత బలపడింది. ఫలితంగా రూపాయి సహా అనేక వర్ధమాన దేశాల కరెన్సీలపై ప్రతికూల ప్రభావం పడిందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. వ్యవస్థాగత మదుపర్లు కూడా భారత్ నుంచి పెట్టుబడులు ఉపసంహరించుకోవడంతో రూపాయి విలువపై ఒత్తిడి మరింత పెరిగింది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ద్రవ్యపరపతి విధానం కూడా ఈ పరిస్థితికి కొంత దోహదపడిందని నిపుణులు చెబుతున్నారు. ద్రవ్యోల్బణం ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో యూఎస్ ఫెడ్ వడ్డీ రేటులో కోత పెట్టేందుకు సంకోచిస్తోంది. దీంతో, పెట్టుబడిదారులకు డాలర్ మరింత ఆకర్షణీయంగా మారి వర్ధమాన మార్కెట్స్ నుంచి నిధులు తరలి పోతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

# నాటో దేశాలపై ట్రంప్ అక్కసు

## పిరికి వాళ్లంటూ ఎద్దేవా

వాషింగ్టన్,మార్చి 20 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాటో సభ్యదేశాల వ్యవహారశైలిపై అసహనం వ్యక్తంచేశారు. హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు కలిసి రావాలన్న ఆయన విజ్ఞప్తిని పట్టించుకోకపోవడంపై ఆయన చిర్రుబుర్రలాడారు. పిరికివాళ్లంటూ ఎద్దేవా చేశారు. ఈ సందర్భాన్ని గుర్తు పెట్టుకుంటానని హెచ్చరిస్తూ ట్రూత్ సోషల్‌లో ఆయన శుక్రవారం ఓ పోస్ట్ పెట్టారు.ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా జరిపిన దాడి నేపథ్యంలో చమురు రవాణాకు జీవనాడి నాటి లాంటి హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ అవాంతరాలు సృష్టిస్తోంది. దీంతో అంతర్జాతీయంగా చమురు ధరలు భగ్గుమన్నాయి. కొన్ని దేశాలు చమురు, గ్యాస్ కొరతను ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో హర్మూజ్‌ను తిరిగి తెరిపించేందుకు కలిసి రావాలని డొనాల్డ్ ట్రంప్.. నాటో దేశాలకు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఏ దేశమూ ముందుకు రాకపోవడం ట్రంప్‌నకు కోపం తెప్పించింది. 'అమెరికా లేకపోతే నాటో కేవలం ఒక పేపర్ టైగర్ మాత్రమే. అణ్వాయుధ శక్తిగా మారుతున్న ఇరాన్‌ను అడ్డుకునే పోరాటంలో పాల్గొనడానికి అప్పుడు సుముఖత చూపలేదు. కానీ, ఇప్పుడు అధిక ధర చెల్లించాల్సి వస్తుండడంతో చమురు ధరల గురించి ఫిర్యాదు చేస్తున్నారు. దీనికి కారణమైన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిపించేందుకు అవసరమైన సైనిక చర్యకు మాత్రం ముందుకు రావడం లేదు. పిరికివాళ్లు. గుర్తు పెట్టుకుంటా!' అంటూ డొనాల్డ్ ట్రంప్ పోస్ట్ చేశారు.

# హర్మూజ్ విముక్తికి అమెరికా యత్నాలు

## ఇరాన్ బోట్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం

## యూరోపియన్ దేశాలు సైతం మద్దతు




**వాషింగ్టన్/లండన్,మార్చి20 :** హర్మూజ్‌పై పట్టుకు అమెరికా యత్నాలు ప్రారంభించింది. ఇరాన్ క్షిపణులను, డ్రోన్లు, బోట్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం అవుతోంది. హర్మూజ్ విముక్తికి యూరోపియన్ దేశాలు సైతం మద్దతుగా ముందుకు సాగనున్నాయి. ప్రపంచ చమురు జీవనాడి హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు కీలక పోరును అమెరికా మొదలుపెట్టింది. ఇందుకోసం తీర ప్రాంతంలో ఇరాన్ మోహరించిన క్షిపణి లాంచర్లు, డ్రోన్లు, బోట్లు వంటి లక్ష్యాలను ఛేదించేందుకు తక్కువ ఎత్తులో ఎగిరే అపాచీ అటాక్ హెలికాప్టర్లు , తక్కువ ఎత్తులో ఎగిరే విమానాలను రంగంలోకి దింపినట్లు అమెరికా సైనికాధికారులను ఉటంకిస్తూ కథనంలో వెల్లడించింది. అమెరికా ఛైర్మన్ ఆఫ్ ది జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ జనరల్ డాన్ కెయిన్ ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిపింది. ఈ జలసంధిలో ఇరాన్ సీమైన్స్, బోట్స్, మిసైల్స్ నుంచి ఎదురయ్యే ప్రమాదాల్ని అరికట్టేందుకు ఈ ఆపరేషన్ ప్రారంభించారు. ఈ ప్రాంతాన్ని దిగ్బంధిస్తూ ఇరాన్ పరిచిన ఉచ్చులను పూర్తిగా తొలగించడానికి వారానికి పైగా సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ జలసంధి మూసివేతతో చమురు ధరలు 119 డాలర్లను తాకిన విషయం తెలిసిందే. భారీ ఆయుధాలతో ఎ-10 యుద్ధ విమానాలకు తోడు అపాచీ అటాక్ హెలికాప్టర్లను కూడా పంపించింది. ఇవి హర్మూజ్ జలసంధిపై అతితక్కువ ఎత్తులో ఎగురుతూ శత్రులక్ష్యాలను మట్టుబెడుతున్నాయి. ఎ-10 యుద్ధ విమానాలు దక్షిణ తీర ప్రాంతాల్లోని ఇరాన్ ఫాస్ట్ అటాక్ క్రాఫ్ట్‌లను లక్ష్యంగా చేసుకొన్నట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో తమ మిత్ర దేశాలు కొన్ని అటాక్ డ్రోన్లను ఎదుర్కోవడానికి అపాచీ హెలికాప్టర్లను రంగంలోకి దించినట్లు జనరల్ డాన్ కెయిన్ వెల్లడించారు. అయితే.. ఆ దేశాల పేర్లు చెప్పేందుకు నిరాకరించారు. వాస్తవానికి కొన్నాళ్ల నుంచే ఎ-10, అపాచీ హెలికాప్టర్లు ఈ పనిచేస్తున్నట్లు చెప్పారు. వీటికి అండగా ఇప్పటికే ఆ ప్రాంతంలో÷టైర్ జెట్లు కూడా పనిచేస్తున్నాయి. ఇప్పటివరకు 120 నౌకలను పేల్చేసినట్లు రక్షణ మంత్రి పీట్‌హెగ్సెత్ వెల్లడించిన విషయం తెలిసిందే. అమెరికా ఎ-10 విమానాలను పదాతి దళాలకు క్లోజ్‌ఎయిర్ సపోర్ట్ మిషన్ల కోసం నిర్మించారు. తాజాగా ఇప్పుడు వాటిని నౌకలను ధ్వంసం చేయడానికి వినియోగిస్తున్నారు. దీని ముక్కుపై 30 ఎంఎం గన్ ఉండగా.. రెక్కలపై బాంబులు అమర్చి ఉంటాయి. అమెరికా ఎ-10 విమానాలు జోర్డాన్ కేంద్రంగా ఉన్నాయి. వీటిని గతంలో ఐసిస్‌పై ఆపరేషన్లకు వాడారు. ఇప్పటికే దాదాపు 2,200 మంది అమెరికా మెరైన్ కమాండోలు ఇరాన్ యుద్ధంలో పాల్గొనేందుకు బయల్దేరారు. వీరు ఇరాన్ దక్షిణతీరంలోని ద్వీపాలను స్వాధీనం చేసుకొని హర్మూజ్ జలసంధిపై పట్టు సాధించాలన్నది వ్యూహంగా కనిపిస్తోంది. ఇదిలావుంటే హార్మూజ్ జలసంధి రక్షణ ప్రయత్నాల్లో చేరేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అలాగే ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి చర్యలు తీసుకుంటామని ఐరోపా దేశాలైన బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, జపాన్ మరియు కెనడాలు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపాయి. గల్ఫ్‌లో నిరాయుధ వాణిజ్య నౌకలపై ఇరాన్ ఇటీవల జరిపిన దాడులను, చమురు మరియు గ్యాస్ సహా పౌర మౌలిక సదు-పాయాలపై జరిపిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటన పేర్కొంది. హార్మూజ్ జలసంధిని మూసివేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. తీవ్రమవుతున్న ఘర్షణ పట్ల మేము తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాము. ఇరాన్ తన బెదిరింపులను, డ్రోన్ మరియు క్షిపణి దాడులను, వాణిజ్య నౌకాయానానికి జలసంధిని అడ్డుకునే ఇతర ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 2817కు కట్టుబడి ఉండాలని పిలుపునిస్తున్నామని పేర్కొంది. జలసంధి ద్వారా సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించడానికి తగిన ప్రయత్నాలకు సహకరించేందుకు మేము సిద్ధంగా ఉన్నాము. సన్నాహక ప్రణాళికలో నిమగ్నమైన దేశాల నిబద్ధతను మేము స్వాగతిస్తున్నామని ప్రకటన పేర్కొంది. వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను సమన్వయంతో విడుదల చేయడానికి అధికారం కల్పించిన అంతర్జాతీయ ఇంధన సంస్థ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము. ఉత్పత్తిని పెంచడానికి కొన్ని ఉత్పాదక దేశాలతో కలిసి పనిచేయడంతో సహా, ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి ఇతర చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# ఎరువుల ఉత్పత్తికి ఇంధన పోటు

## ఎరువుల సరఫరాను నిలిపివేయనున్న చైనా

## భారత్ తదితర దేశాలకు రవాణ ఆపే చర్యలు

## పలుదేశాల వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం



**న్యూఢిల్లీ,మార్చి20 :** ముడి చమురు సరఫరాలో అవాంతరాలతో ఇక్కట్ల పాలవుతున్న ప్రపంచదేశాలకు కొత్త సమస్య వచ్చి పడేటట్టు ఉందన్న భయాలు నెలకొన్నాయి. ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇప్పటికే చమురు సరఫరా సమస్యలు ఎదుర్కొంటున్నాయి. మరోవైపు ప్రపంచంలోని అతిపెద్ద ఎరువుల ఎగుమతిదారుల్లో ఒకటిగా ఉన్న చైనా యుద్ధ ప్రభావం వల్ల.. జెట్ ఇంధనం, డీజిల్, ఎరువుల ఎగుమతులపై పలు నిబంధనలు విధించడానికి చర్యలు తీసుకుంటోంది. దీంతో ప్రపంచ మార్కెట్‌లో యూరియా కొరత ఏర్పడే అవకాశం ఉందని వ్యవసాయ ఆధారిత దేశాల్లో ఆందోళన నెలకొంది.ఎరువుల ఎగుమతుల్లో ప్రపంచంలో నెం.2గా ఉన్న చైనా వీటి ఎగుమతులపై ఆంక్షలకు సిద్ధమైంది. ఎగుమతుల్లో కోత పెట్టాలని చైనా ఆర్థిక ప్రణాళిక సంస్థ ఎన్‌డీఆర్‌సీ దేశీయ సంస్థలకు సూచించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో జెట్ ఫ్యుయెల్, డీజిల్, కిరోసిన్‌ల ఎగుమతులను తగ్గించాలని గత నెలలో ఎన్‌డీఆర్‌సీ సూచించింది. దేశీయ ఇంధన, ఆహార అవసరాల కోసం చైనా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తోందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. చైనా ఎరువులు ఆస్ట్రేలియా, వియత్నాం వంటి దేశాలతో పాటు భారత్‌కూ ఎగుమతి అవుతుంటాయి. కొన్ని దేశాలకు ఎగుమతులను నిలిపివేయాలని తమకు ఆదేశాలు అందాయని షాండాంగ్ ప్రావిన్స్‌లోని ఒక ఫర్టిలైజర్ సంస్థ అధికారి పేర్కొన్నారు. అయితే, ఈ ఆంక్షల విషయమై చైనా ఇంకా అధికారికంగా స్పందించలేదు. ఎగుమతులకు బ్రేకులు తప్పవని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. దేశీయ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు చైనా అన్ని చర్యలు తీసుకుంటుందని అంటున్నాయి. ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ డేటా ప్రకారం, ఎరువుల ఎగుమతుల్లో రష్యా నెం.1 కాగా రెండో స్థానంలో చైనా ఉంది. జెట్ ఫ్యుయెల్ ఎగుమతి చేసే దేశాల్లో చైనా ఆరవ స్థానంలో ఉంది. అంతర్జాతీయ వాణిజ్య కేంద్రం డేటా ప్రకారం.. జెట్ ఇంధనం, డీజిల్, కిరోసిన్‌ల విదేశీ రవాణాను నిలిపివేయాలని చైనా జాతీయ అభివృద్ధి, సంస్కరణల కమిషన్ అక్కడి పరిశ్రమ వర్గాలకు ఆదేశాలు జారీ చేసింది. మార్చి మధ్య నుంచే నైట్రోజన్, పొటాషియం ఎరువుల మిశ్రమాలపై నిబంధనలు విధించింది. ఇప్పటికే యూరియా ఎగుమతిని బ్యాన్ చేసిన బీజింగ్.. అమ్మోనియా సల్ఫేట్ ఎగుమతికి మాత్రం అనుమతి నిచ్చింది. ఇంధన, ఆహార నిల్వలు పరిరక్షించుకోవడానికి, దేశీయ మార్కెట్‌ను కాపాడుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని చైనా ప్రభుత్వం అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. అయితే భారత్‌కు ఎరువుల ఎగుమతిని నిలిపివేయాలని చైనాలోని షాన్‌డాంగ్ ప్రావిన్స్‌లోని ఓ ఎరువుల తయారీ సంస్థకు ప్రభుత్వ ఆదేశాలు వచ్చినట్లు అక్కడి ఉద్యోగులు వెల్లడించారు. బీజింగ్ నుంచి ఆస్ట్రేలియా, వియత్నాం, భారత్ సహా పలు దేశాలు ప్రస్తుతం ఎరువులను దిగుమతి చేసుకుంటున్నాయి. చైనా నుంచి ఎగుమతులు నిలిచిపోవడం వల్ల ప్రపంచ మార్కెట్‌లో యూరియా ధరలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనివల్ల వ్యవసాయ ఆధారిత దేశాలపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. మరోవైపు యూరియా ఉత్పత్తికి అవసరమైన ద్రవరూప సహజ వాయువు ఎల్‌ఎన్‌జీ సరఫరా లేకపోవడంతో భారత్‌లోని పలు యూరియా కంపెనీలు ఎ÷-లాంట్లను మూసివేసే పరిస్థితులు నెలకొన్నట్లు ఇటీవల పలు సర్వేలు వెల్లడించాయి.

# మరోమారు పెరిగిన బంగారం ధరలు

## పదిగ్రాముల బంగారంపై 650 పెరుగుదల

## లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు



**న్యూఢిల్లీ,మార్చి20 :** మధ్య ప్రాచ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గురువారం భారీగా పతనమైన బంగారం ధర శుక్రవారం స్వల్పంగా కోలుకుంది. దేశంలో మేలిమి బంగారం ధర సగటున రూ.650ల మేర పెరిగింది. 10 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ.600ల మేర పెరిగింది. వెండి ధర మాత్రం తిరోగమనంలో కొనసాగుతూ మరో రూ.5 వేల మేర తగ్గింది (ఉనీటె, ÷ూతిలె।స ఖసతిఇ।బ నీని ఓజీసఇర 20). గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,50,930కు పెరిగింది. నిన్నటితో పోలిస్తే ధర రూ.650ల మేర ఎగబాకింది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర కూడా రూ.600ల మేర పెరిగి రూ.1,38,350కు చేరుకుంది. నగరంలో వెండి ధర మాత్రం దాదాపుగా నిన్నటి స్థాయిలోనే కొనసాగుతోంది. కిలో వెండి ప్రస్తుతం రూ.2,64,900గా ఉంది. ఇతర ప్రధాన నగరాల వారీగా చూస్తే చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,630గా ఉంది. ఢిల్లీలో రూ.1,51,080గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,50,930గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ బంగారం ధర రూ.1,38,990గా ఢిల్లీలో రూ.1,38,500 వద్ద కొనసాగుతోంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,38,350గా ఉంది. దేశంలోని పలు నగరాల్లో వెండి ధరలు తగ్గాయి. కిలో వెండి చెన్నైలో రూ.2,64,900గా ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో కిలో వెండి రూ.2,55,000 వద్ద కొనసాగుతోంది. ఇకపోతే మధ్యప్రాచ్యంలో యుద్ధ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం అద్భుతమైన రికవరీని సాధించాయి. ఆరంభంలో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతుతో ఒక దశలో సెన్సెక్స్ 900 పాయింట్లు, నిఫ్టీ 23,300 పాయింట్ల మార్కును దాటి దూసుకుపోయాయి. గత కొన్ని రోజులుగా పడుతున్న మార్కెట్లలో షేర్లు తక్కువ ధరకే లభిస్తుండటంతో దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఆఎఐబ), రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా కొనుగోళ్లు చేపట్టారు. మరోవైపు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై సానుకూల సంకేతాలు ఇవ్వడం ప్రపంచ మార్కెట్లకు బలాన్ని ఇచ్చింది. ఇది భారత మార్కెట్లలో కూడా ఉత్సాహాన్ని నింపింది. ఈ రోజు ట్రేడింగ్‌లో బ్యాంకింగ్, ఐటీ, ఆటోమొబైల్ రంగాలు అగ్రగామిగా నిలిచాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ వంటి బ్లూ-చిప్ షేర్లు మార్కెట్‌ను ముందుకు నడిపిస్తున్నాయి.



# డీప్‌ఫేక్‌పై గంభీర్ న్యాయపోరాటం..

## విచారణ వాయిదా

భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్, మాజీ ఆటగాడు గౌతమ్ గంభీర్ తన వ్యక్తిగత హక్కుల (పర్సనాలిటీ రైట్స్) పరిరక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. తన పేరు, ఫొటోలు, వాయిస్‌ను ఉపయోగించి డీప్‌ఫేక్ కంటెంట్ సృష్టిస్తున్నారని, డిజిటల్ మాధ్యమాల్లో తనను తప్పుగా చిత్రీకరిస్తున్నారని ఆరోపిస్తూ పిటిషన్ దాఖలు చేశాడు. ఈ పిటిషన్‌పై ఇవాళ విచారణ చేపట్టిన జస్టిస్ జ్యోతి సింగ్ బెంచ్, పిటిషన్‌లోని కొన్ని లోపాలను సరిచేయాలని సూచిస్తూ తదుపరి విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది. గంభీర్ తన పిటిషన్‌లో 16 సంస్థలను ప్రతివాదులుగా చేర్చారు. వీరిలో మెటా, ఎక్స్ (ట్విట్టర్), గూగుల్ (యూట్యూబ్) వంటి సోషల్ మీడియా దిగ్గజాలతో పాటు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఈ-కామర్స్ సంస్థలు కూడా ఉన్నాయి. కేంద్ర ఐటీ, టెలికాం శాఖలను కూడా ప్రతివాదుల జాబితాలో చేర్చారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టూల్స్ సహాయంతో ఫేస్-స్వాపింగ్, వాయిస్-క్లోనింగ్ చేసి, తనపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని గంభీర్ ఆరోపించాడు. ఇటీవల కాలంలో ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి వేదికలపై ఇలాంటి నకిలీ కంటెంట్ గణనీయంగా పెరిగిపోయిందని గంభీర్ తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. తాను రాజీనామా చేస్తున్నట్లుగా సృష్టించిన ఒక డీప్‌ఫేక్ వీడియోకు 29 లక్షలకు పైగా వ్యూస్ రాగా, ప్రపంచకప్‌లో సీనియర్ ఆటగాళ్ల గురించి తాను వ్యాఖ్యానించినట్లు ఉన్న మరో నకిలీ వీడియోకు 17 లక్షల వ్యూస్ వచ్చాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లాడు. ఈ తరహా కంటెంట్ ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాకుండా భారత జట్టు హెడ్ కోచ్‌గా ఉన్న తన వృత్తికి, ప్రతిష్ఠకు తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ-కామర్స్ సైట్లలో తన అనుమతి లేకుండా తన పేరు, ఫొటోలతో పోస్టర్లు, ఇతర వస్తువులు అమ్ముతున్నారని కూడా గంభీర్ ఆరోపించాడు. తన గుర్తింపును ఆయుధంగా వాడుకుని కొందరు అజ్ఞాత వ్యక్తులు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ డబ్బు సంపాదిస్తున్నారని పేర్కొన్నాడు. కాపీరైట్, ట్రేడ్‌మార్క్ చట్టాల కింద దాఖలు చేసిన ఈ పిటిషన్‌లో తన పేరు, ఫొటో, వాయిస్‌ను ఎలాంటి మాధ్యమంలోనైనా తన అనుమతి లేకుండా వాడకుండా శాశ్వత ఇంజంక్షన్ విధించాలని గంభీర్ కోరాడు. పరువు నష్టానికి పరిహారంగా రూ. 2.5 కోట్లు ఇప్పించాలని, అక్రమంగా సంపాదించిన లాభాల లెక్కలు సమర్పించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఈ కంటెంట్‌ను తొలగించాలని కూడా అభ్యర్థించాడు. ఇటీవలి కాలంలో సునీల్ గవాస్కర్, శ్రీశ్రీ రవిశంకర్, నటులు నాగార్జున, ఐశ్వర్య రాయ్ బచ్చన్, కాజోల్ వంటి అనేక మంది ప్రముఖులు తమ వ్యక్తిగత హక్కుల పరిరక్షణ కోసం కోర్టులను ఆశ్రయించిన విషయం తెలిసిందే.

# చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ జట్లకు గట్టి ఎదురుదెబ్బ..

## కీలక పేసర్లు టోర్నీ నుంచి ఔట్

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ఇంకా వారం రోజుల సమయం మాత్రమే ఉంది. అయితే, ఈ సీజన్ ప్రారంభానికి ముందు పలువురు ఆటగాళ్లు గాయాల బారినపడటంతో పలు ఫ్రాంచైజీలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆస్ట్రేలియాకు చెందిన ముగ్గురు స్టార్ ఫాస్ట్ బౌలర్లు మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ టోర్నీ ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానున్నారు. రాబోయే అంతర్జాతీయ షెడ్యూల్ చాలా బిజీగా ఉండటంతో తమ కీలక ఆటగాళ్లపై పని భారం (వర్క్‌లోడ్) తగ్గించేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ఈ నిర్ణయం తీసుకుంది. ఈ అప్రోచ్ కారణంగానే ఈ పేసర్లు ఐపీఎల్ ప్రారంభానికి దూరమవుతున్నారు.

## సన్‌రైజర్స్‌కు డబుల్ షాక్.. కెప్టెన్ కమిన్స్‌తో పాటు కీలక ఆల్‌రౌండర్ ఔట్

ఈ పరిణామం ఢిల్లీ క్యాపిటల్స్ (స్టార్క్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (హేజిల్‌వుడ్), సన్‌రైజర్స్ హైదరాబాద్ (కమిన్స్) జట్ల బౌలింగ్ లైనప్‌లపై తీవ్ర ప్రభావం చూపనుంది. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) జట్టుకు ఇది డబుల్ షాక్‌గా మారింది. కెప్టెన్ పాట్ కమిన్స్ దూరం కావడమే కాకుండా, ఆ జట్టులోని మరో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ పాదం గాయం కారణంగా మొత్తం సీజన్‌కే దూరమయ్యాడు. గత వేలంలో రూ. 3 కోట్లకు అమ్ముడైన ఏకైక అన్‌క్యాప్డ్ విదేశీ ఆటగాడిగా ఎడ్వర్డ్స్ ఈ సీజన్‌లో ఐపీఎల్ అరంగేట్రం చేయాల్సి ఉండగా, గాయంతో ఆ అవకాశం కోల్పోయాడు. కమిన్స్ గైర్హాజరీలో భారత వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. గత 12 నెలల్లో టెస్టుల్లో అత్యధిక బంతులు వేసిన పేసర్‌గా నిలిచిన స్టార్క్‌కు సీఏ విశ్రాంతినిచ్చింది. ఇక, వెన్నునొప్పి గాయం కారణంగా 2025 డిసెంబర్ నుంచి కమిన్స్ ఆటకు దూరంగా ఉంటున్నాడు. హేజిల్‌వుడ్ సైతం తొడ కండరాలు, అకిలెస్ సమస్యలతో యాషెస్ సిరీస్‌కు పూర్తిగా దూరమయ్యాడు. రాబోయే వారాల్లో ఈ ముగ్గురు పేసర్ల ఫిట్‌నెస్ పురోగతిని బట్టి వారి లభ్యతపై స్పష్టత వస్తుందని తెలుస్తోంది.

## సీఎస్‌కేకు ఎదురుదెబ్బ

మరోవైపు ఐదుసార్లు ఛాంపియన్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) కూడా ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు పేసర్ నాథన్ ఎల్లిస్ తొడ కండరాల గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో టోర్నీ మొత్తానికి దూరమైనట్లు సీఎస్‌కే సీఈఓ కేఎస్ విశ్వనాథన్ వెల్లడించారు. ఈ నెల 28న బెంగళూరులో జరిగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది.

# వన్డే ప్రపంచకప్ 2027 లక్ష్యంగా బీసీసీఐ మాస్టర్ ప్లాన్

## ఐపీఎల్‌పై సెలక్టర్ల కన్ను



వన్డే ప్రపంచకప్ 2027 టోర్నమెంట్‌కు ఇంకా ఏడాదికి పైగా సమయం ఉన్నప్పటికీ, బీసీసీఐ ఇప్పటినుంచే పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ఈ మెగా టోర్నీ కోసం సుమారు 20 మంది ఆటగాళ్లతో కూడిన ప్రాబబుల్స్ జాబితాను సెలక్టర్లు ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ నెల 28న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగే మ్యాచ్‌తో ప్రారంభం కానున్న ఐపీఎల్ 2026 సీజన్‌లో ఈ ఆటగాళ్ల ప్రదర్శనను నిశితంగా గమనించాలని సెలక్షన్ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు పీటీఐ ఒక కథనంలో పేర్కొంది. సెలెక్షన్ కమిటీ సభ్యులు ఎస్ఎస్ దాస్, ఆర్పీ సింగ్, అజయ్ రాత్రా, ప్రగ్యాన్ ఓఝా.. ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రత్యక్షంగా స్టేడియాల్లోనూ, టీవీల్లోనూ పర్యవేక్షించనున్నారు. ప్రతీ వారం కనీసం ఐదు మ్యాచ్‌లను కవర్ చేసేలా, ఒక్కో సెలక్టర్ ఒక్కో మ్యాచ్‌కు హాజరయ్యేలా ప్రణాళిక రచించినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఈ పర్యవేక్షణ కేవలం వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకొని మాత్రమే జరుగుతుందని, 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ లేదా టీ20 ప్రపంచకప్‌ను పరిగణనలోకి తీసుకోవడం లేదని స్పష్టమైంది. సెలక్టర్లు ప్రధానంగా జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్‌లతో పాటు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా వంటి ఆటగాళ్లపై దృష్టి సారించనున్నారు. మోకాలి గాయం నుంచి కోలుకుంటున్న హర్షిత్ రాణాకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. మరోవైపు జూన్ 6 నుంచి 10 వరకు ముల్లన్‌పూర్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరగనున్న ఏకైక టెస్టు మ్యాచ్‌కు పూర్తిస్థాయి జట్టును పంపాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ మ్యాచ్‌కు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్లు లేనప్పటికీ, దీనిని తేలిగ్గా తీసుకోవడం లేదని బీసీసీఐ వర్గాలు స్పష్టం చేశాయి. ఆగస్టు నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు భారత్ తొమ్మిది టెస్టులు ఆడాల్సి ఉన్నందున, ఈ మ్యాచ్‌లో కీలక ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చే ఉద్దేశం లేదని తెలుస్తోంది. ఐపీఎల్ సమయంలో గాయపడకపోతే బుమ్రా, సిరాజ్ కూడా ఆఫ్ఘనిస్థాన్‌తో టెస్టు ఆడే జట్టులో ఉంటారని ఆ వర్గాలు పేర్కొన్నాయి. "భారత టెస్టు జట్టు ప్రయోగాలకు వేదిక కాదు. దానికోసం ఇండియా-ఏ పర్యటనలు ఉన్నాయి. ప్రస్తుతం టెస్టుల్లో బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ మా మొదటి ప్రాధాన్యత" అని బీసీసీఐ అధికారి ఒకరు వివరించారు.

# అగార్కర్ కాంట్రాక్ట్ ఎప్పటివరకు?

## కొనసాగింపుపై కీలక అప్‌డేట్!

భారత క్రికెట్ జట్టు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తన పదవీకాలాన్ని 2027 వన్డే ప్రపంచకప్ వరకు పొడిగించాలని బీసీసీఐని కోరినట్టు వస్తున్న వార్తల్లో నిజం లేదని తేలిపోయింది. ఈ ప్రచారాన్ని బీసీసీఐకి చెందిన ఒక సీనియర్ అధికారి పూర్తిగా ఖండించారు. పీటీఐ కథనం ప్రకారం... అగార్కర్ ఈ విషయంపై బోర్డుతో ఎలాంటి చర్చలు జరపలేదని, ఆయన పొడిగింపు కోరాల్సిన అవసరం కూడా లేదని సదరు అధికారి స్పష్టం చేశారు. 2023లో సెలెక్షన్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అగార్కర్ హయాంలో భారత్ 2024, 2026 టీ20 ప్రపంచకప్‌లతో పాటు 2025 ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన సంగతి తెలిసిందే."సెలెక్షన్ ప్యానెల్ అనేది బీసీసీఐకి చెందిన ఒక ఉప-కమిటీ. ప్రస్తుత సెలెక్టర్ల కాంట్రాక్ట్ ఈ ఏడాది సెప్టెంబర్‌తో ముగుస్తుంది. ఆ తర్వాత అగార్కర్ కొనసాగింపుపై బీసీసీఐ కార్యదర్శి, అగార్కర్ చర్చించుకుని నిర్ణయం తీసుకుంటారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం ఒక సీనియర్ సెలెక్టర్ నాలుగేళ్ల వరకు పదవిలో కొనసాగవచ్చు. కాబట్టి ఆయన ప్రత్యేకంగా పొడిగింపు కోరాల్సిన అవసరం లేదు" అని ఆ అధికారి వివరించారు.




# పెళ్లైన మరుసటి రోజే ప్రాక్టీస్

## సచిన్ కొడుకు కమిట్‌మెంట్‌కు సలాం.. అండగా ఉంటానన్న పంత్




ఐపీఎల్ రాబోయే సీజన్‌కు ముందు లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) కెప్టెన్ రిషబ్ పంత్ తన జట్టులోని కొత్త సభ్యుడు, ఆల్ రౌండర్ అర్జున్ టెండూల్కర్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. ఇటీవల వివాహం చేసుకున్న అర్జున్, పెళ్లైన మరుసటి రోజే తిరిగి ప్రాక్టీస్‌లో పాల్గొనడం చూసి పంత్ ఆశ్చర్యపోయాడు. క్రికెట్ పట్ల అర్జున్‌కు ఉన్న అంకితభావాన్ని, వృత్తి నైపుణ్యాన్ని ఆయన ఎంతగానో మెచ్చుకున్నాడు. ఈ సంభాషణకు సంబంధించిన వీడియోను లక్నో సూపర్ జెయింట్స్ తమ సోషల్ మీడియాలో పంచుకుంది. ఇందులో పంత్, అర్జున్‌తో మాట్లాడుతూ... "యువీ పాజీతో కూడా ఫుల్ టైం ప్రాక్టీస్ చేశావా? పెళ్లైన మరుసటి రోజేనా? నీ డెడికేషన్ అద్భుతం భాయ్" అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. యువ ఆటగాడికి భరోసా ఇస్తూ, "ఏదైనా అవసరం వస్తే నాకు చెప్పు.. నీకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటాను" అని పంత్ హామీ ఇచ్చాడు. ఇదే వీడియోలో వారిద్దరి మధ్య బ్యాట్ల బరువు గురించి కూడా ఆసక్తికరమైన చర్చ జరిగింది. తన బ్యాట్ బరువు 1220 గ్రాములు ఉంటుందని, 1200 గ్రాముల కంటే తక్కువ బరువున్న బ్యాట్‌ను తాను వాడనని అర్జున్ తెలిపాడు. "మా నాన్న (సచిన్ టెండూల్కర్) అయితే 1310-1315 గ్రాముల బరువున్న బ్యాట్ ఉపయోగించేవారు" అని వెల్లడించాడు. అంత బరువైన బ్యాట్ వాడటం వల్ల ప్రయోజనం ఏంటని పంత్ అడగ్గా, "జస్ట్ బంతిని టచ్ చేస్తే చాలు, అదే వెళ్లిపోతుంది" అని అర్జున్ సరదాగా సమాధానమిచ్చాడు. దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కుమారుడైన అర్జున్, ఎడమచేతి వాటం బౌలింగ్ ఆల్ రౌండర్. గతంలో ముంబై ఇండియన్స్ తరఫున ఆడిన అతడిని, ఈ సీజన్ కోసం లక్నో ఫ్రాంచైజీ రూ. 30 లక్షలకు ట్రేడింగ్ ద్వారా దక్కించుకుంది. 2023, 2024 సీజన్లలో ముంబై తరఫున అర్జున్ 5 మ్యాచ్‌లు ఆడాడు. మరోవైపు 2025 సీజన్‌లో జట్టును ప్లేఆఫ్స్‌కు చేర్చడంలో విఫలమైన పంత్, ఈసారి ఎలాగైనా సత్తా చాటాలని పట్టుదలగా ఉన్నాడు. రూ. 27 కోట్ల భారీ ధరకు అమ్ముడైన పంత్, తన ధర ట్యాగ్‌కు న్యాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. లక్నో జట్టు ఏప్రిల్ 1న ఢిల్లీ క్యాపిటల్స్‌తో తమ సొంత మైదానంలో ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడనుంది.

# రూ.16,000 కోట్ల భారీ ఆఫర్‌కు నో

## ఐపీఎల్ విలువను మార్చేసిన రాజస్థాన్ రాయల్స్!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌కు ముందు ఫ్రాంచైజీల విలువకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీని కొనుగోలు చేసేందుకు వచ్చిన 1.7 బిలియన్ డాలర్ల (సుమారు రూ.16,000 కోట్లు) భారీ ఆఫర్‌ను యాజమాన్యం తిరస్కరించింది. అమెరికా, కెనడాలలో కార్యకలాపాలు సాగించే ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ కొలంబియా పసిఫిక్ క్యాపిటల్ పార్టనర్స్ (సీపీసీపీ) ఈ బిడ్‌ను దాఖలు చేసింది. రెండు వారాల్లోనే పూర్తి మొత్తాన్ని చెల్లిస్తామని హామీ ఇచ్చినా, రాజస్థాన్ రాయల్స్ బోర్డు ఈ ప్రతిపాదనను అంగీకరించలేదు.

## అధిక విలువ కోసం రాజస్థాన్ రాయల్స్ వ్యూహం

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం కేవలం అధిక విలువను ఆశించడమే కాకుండా ఒప్పందం అమలు తీరు (ఎగ్జిక్యూటబిలిటీ)పై ఉన్న సందేహాల వల్లే బోర్డు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సీపీసీపీ కన్సార్టియం తరఫున వ్యవస్థాపక భాగస్వాములైన నిషా సచ్‌దేవా, దేబ్‌జీత్ గుప్తా ఈ డీల్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం మాత్రం కేవలం డబ్బును మాత్రమే కాకుండా ఒప్పందం యొక్క నిర్మాణం, నిశ్చయత్వం, దీర్ఘకాలిక వ్యూహాత్మక ప్రయోజనాలను కూడా పరిగణనలోకి తీసుకుని ఈ ఆఫర్‌ను తిరస్కరించింది. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్‌లో మనోజ్ బదాలేకు చెందిన ఎమర్జింగ్ మీడియా వెంచర్స్‌కు 65 శాతం వాటా ఉండగా, రెడ్‌బర్డ్ క్యాపిటల్ వంటి సంస్థలకు మైనారిటీ వాటాలు ఉన్నాయి. ఇంత భారీ ఆఫర్‌ను తిరస్కరించడం ద్వారా తమ ఫ్రాంచైజీ విలువ ఇంకా ఎక్కువేనని యాజమాన్యం మార్కెట్‌కు స్పష్టమైన సంకేతాలు పంపింది. ప్రస్తుతం అమ్మకందారులదే పైచేయిగా ఉన్న మార్కెట్‌లో తమకు అత్యధిక ప్రయోజనం కలిగే వరకు వేచి చూడాలన్నది వారి వ్యూహంగా కనిపిస్తోంది.

## రాజస్థాన్ దెబ్బకు పెరగనున్న ఆర్సీబీ విలువ?

ఈ నిర్ణయం ప్రభావం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) అమ్మకం ప్రక్రియపై పడటం ఖాయంగా కనిపిస్తోంది. రాజస్థాన్ నిర్ణయంతో ఐపీఎల్ ఫ్రాంచైజీల వాల్యుయేషన్ అంచనాలు మారిపోయాయి. ఆర్‌సీబీకి ఉన్న బలమైన బ్రాండ్ ఇమేజ్, భారీ అభిమాన గణం, వాణిజ్యపరమైన ఆకర్షణ కారణంగా రాజస్థాన్ రాయల్స్ కంటే కనీసం 15 శాతం అధిక విలువ పలికే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మణిపాల్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ రంజన్ పాయ్, అమెరికన్ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ కేకేఆర్, సింగపూర్‌కు చెందిన టెమాసెక్ నేతృత్వంలోని కన్సార్టియం ఆర్‌సీబీలో వాటా కొనుగోలు రేసులో ముందున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి.

ప్రస్తుతం ఐపీఎల్ ఫ్రాంచైజీలు కేవలం క్రికెట్ జట్లుగా కాకుండా ప్రపంచస్థాయి క్రీడా ఆస్తులుగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారులను కేవలం వారి ఆర్థిక బలం ఆధారంగా కాకుండా, ఫ్రాంచైజీ విలువను పెంచగల వారి సామర్థ్యాన్ని బట్టి కూడా అంచనా వేస్తున్నారు. మొత్తంగా రాజస్థాన్ రాయల్స్ తీసుకున్న ఒక్క నిర్ణయం ఐపీఎల్ ఫ్రాంచైజీల అమ్మకాల సమీకరణాలను పూర్తిగా మార్చేసింది.



# ఉస్తాద్ భగత్ సింగ్ హిట్ టాక్

## దర్శకుడు హరీష్ శంకర్ ఆనందం

ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా బాగుందన్న అభిప్రాయం రావడం ఎంతో ఆనందాన్నిచ్చిందని దర్శకుడు హరీష్‌శంకర్ అన్నారు. ఆయన దర్శకత్వంలో... పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్'. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవిశంకర్.వై సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రం ఉగాది సందర్భంగా గురువారం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం విలేకర్ల సమావేశం నిర్వహించింది. దర్శకుడు మాట్లాడుతూ 'పవన్‌కల్యాణ్ అభిమానులు ఫోన్ చేసి 'అన్నా సినిమా చాలా బాగుంది' అంటున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులకూ నచ్చేలా సినిమాని మలిచాం. తొలి రోజు నుంచీ ఓ కమర్షియల్ సినిమా తీస్తున్నానని, ఒకప్పటిలా హుషారైన పవన్‌కల్యాణ్ ఇందులో కనిపిస్తారని చెబుతూ వచ్చా. సినిమా చూసినవాళ్లు ఈ సినిమాలో ఇన్ని అంశాలు ఉన్నాయని మాకు తెలియదంటూ ఆశ్చర్యపోతున్నారు. ఇందులోని ప్రతి పాత్ర బాగా పండింది. అందరికృషితోనే ఇంత మంచి సినిమా చేయగలిగాం అన్నారు. నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ థియేటర్ల దగ్గర పండగ వాతావరణం కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అమెరికా అనే తేడా లేకుండా అన్ని చోట్ల ప్రేక్షకులు సినిమాని ఆస్వాదిస్తున్నారు. మేం ఊహించిన దానికంటే మంచి స్పందన వచ్చింది. పవన్ కల్యాణ్ వన్ మేన్ షో ఇది. హరీశ్‌శంకర్ ఎంతో బాధ్యతగా 'గబ్బర్‌సింగ్' సినిమాని మించేలా తెరకెక్కించారు. కచ్చితంగా భారీ వసూళ్లు సాధిస్తుందీ చిత్రం' అన్నారు. నిర్మాత రవిశంకర్.వై మాట్లాడుతూ 'పెద్ద హీరో నుంచి వాణిజ్య ప్రధానమైన సినిమా వచ్చి చాలా కాలమైంది. ఇందులో కుటుంబ ప్రేక్షకులు మెచ్చే అంశాలూ ఉన్నాయి. మాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ఈ సినిమా విజయంపై మేం సంతోషంగా ఉన్నాం' అన్నారు. ఈ కార్యక్రమంలో కళా దర్శకుడు ఆనంద్‌సాయి, గీత రచయిత చంద్రబోస్ పాల్గొన్నారు.

# ధురంధర్ -2కు మంచి రెస్పాన్స్

దేశభక్తి అంశాలతో కూడిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ఓ ట్రెండ్ సెట్ చేసింది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ మూవీ సీక్వెల్ 'ధురంధర్ 2' కూడా బాక్సాఫీసు వద్ద దూసుకెళుతోంది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నటుడు రాకేశ్ బేడీ ఈ విజయంపై హర్షం వ్యక్తంచేశారు. ఈ రెండు సినిమాల్లో కీలకమైన జమిల్ జమాల్ పాత్ర పోషించిన ఆయన.. తన పెర్ఫామెన్స్‌పై హీరో రణ్‌వీర్ సింగ్ ఇచ్చిన ప్రశంసను గుర్తుచేసుకున్నారు. ఈ చిత్ర బృందమంతా సెట్స్‌లో కలివిడిగా ఉండేది. నా పాత్ర షూటింగ్ పూర్తయిన రోజు.. రణ్‌వీర్ మైక్ తీసుకొని 'ఒకవేళ ఈ మూవీ రూ.1000 కోట్లు వసూలుచేస్తే.. అందులో రూ.500 కోట్లు రాకేశ్ వల్లే వస్తాయి' అని చెప్పారు. ఓ నటుడిగా ఇంతకుమించి ఏం కావాలి?' అని పేర్కొన్నారు. సీనియర్ పొలిటీషియన్‌గా నయవంచక పాత్రలో రాకేశ్ బేడీ అదరగొట్టారు. ముఖ్యంగా 'ధురంధర్ 2'లో ఈ పాత్ర ఇచ్చే ట్విస్ట్ ప్రేక్షకులకు ఓ ట్రీట్. బాలీవుడ్‌లో 47 ఏళ్ల ప్రస్థానం రాకేశ్ బేడీది. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్యధర్ గతంలో తెరకెక్కించిన మరో హిట్ మూవీ 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్'లోనూ నటించారు. సినీప్రియుల ఆసక్తిని దృష్టిలోపెట్టుకొని 'ధురంధర్ 2'ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసిన సంగతి తెలిసిందే. తొలిరోజే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా రూ.172 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. నెట్ పరంగా రూ.145 కోట్లు అని పేర్కొన్నాయి. ఇందులో దాదాపు రూ.100 కోట్లు హిందీలోనే రావడం గమనార్హం. పెయిడ్ ప్రివ్యూల ద్వారా రూ.40? కోట్లు వచ్చాయని తెలిసింది. నెట్ కలెక్షన్లలో ఫస్ట్‌డే అత్యధిక వసూలు చేసిన బాలీవుడ్ మూవీగా 'ధురంధర్ 2' రికార్డులు నెలకొల్పింది.





# సెల్ఫీ ఫోజులతో మెస్మరైజ్ చేస్తున్న లక్ష్మీరాయ్..

సెలబ్రిటీలు కాస్త విరామం దొరికింది అంటే చాలు విదేశాలకు వెళ్ళిపోయి వెకేషన్ అంటూ ఎంజాయ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇక అలాంటిది సమ్మర్ వస్తే వదులుతారా ? అలా సమ్మర్ వచ్చిందో లేదో అప్పుడే వెకేషన్స్ మొదలు పెట్టేసారు హీరోయిన్స్. అక్కడ చిట్టి పొట్టి బట్టలతో అందాలు ఆరబోస్తూ అభిమానులను మెస్మరైజ్ చేస్తున్నారు. అందం , అభినయంతో కట్టిపడేస్తూ గ్లామర్ వలకబోస్తూ యువతకు మంచి ట్రీట్ ఇస్తున్నారు. అలాంటి వారిలో లక్ష్మీ రాయ్ కూడా ఒకరు. 1989 మే 5న కర్ణాటక బెల్గాంలో జన్మించిన లక్ష్మీ రాయ్ ఎక్కువగా తమిళ్ , మలయాళం భాషల్లో నటిస్తూ మంచి పేరు సొంతం చేసుకుంది. సినిమా రంగంలోకి రాకముందు మోడల్గా, యాంకర్ గా తన ప్రస్థానాన్ని కొనసాగించిన ఈమె నటిగా స్థిరపడిపోయింది. 2005లో కర్క కసదర అనే తమిళ చిత్రం ద్వారా సినీ ఇండస్ట్రీలోకి నటిగా అరంగేట్రం చేసిన ఈమె.. అదే ఏడాది తెలుగులో కాంచనమాల కేబుల్ టీవీ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. పేరుకే కన్నడ ఇండస్ట్రీ అయిన ఈమెకు అవకాశం లభించింది మాత్రం తమిళంలోనే..

# మణిరత్నం..రహమాన్ కాంబో

## సాయిపల్లవి, విజయ్ సేతుపతి మూవీ

దిగ్గజ దర్శకుడు మణిరత్నం తన ఆస్థాన సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్‌తో మరోసారి చేతులు కలుపబోతున్నాడు. 1992లో 'రోజా' సినిమాతో మొదలైన వీరిద్దరి అద్భుత ప్రయాణం, ఇప్పుడు 19వ సారి ఈ కొత్త సినిమాతో కొనసాగబోతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి హీరోగా నటించబోతుండగా.. 'నేచురల్ స్టార్' సాయి పల్లవి మణిరత్నం సినిమాలో హీరోయిన్‌గా నటించబోతుంది. గత కొద్ది రోజులుగా ఈ సినిమాకు యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ పనిచేస్తారనే ప్రచారం జరిగినప్పటికీ, వాటన్నింటికీ చెక్ పెడుతూ మద్రాస్ టాకీస్ సంస్థ రెహమాన్ పేరును అధికారికంగా ప్రకటించింది. ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం కోసం రెహమాన్ ఇప్పటికే ఒక పాటను కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. మద్రాస్ టాకీస్ మరియు లైకా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ ఏడాది జూలై నాటికి ప్రారంభం కానుంది.



# సంయుక్త మేనన్ గ్లామర్ షో

టాలీవుడ్‌లో వరుస విజయాలతో 'గోల్డెన్ లెగ్' అని పేరు తెచ్చుకున్న సంయుక్త మీనన్, ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలు నెటిజన్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. తనదైన స్టైల్ మరియు మత్తెక్కించే చూపులతో గ్లామర్ డోస్ పెంచేసిన ఈ భామ, ఇన్స్టాగ్రామ్‌లో షేర్ చేసిన పిక్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. కేవలం అందంతోనే కాదు, తన నటనతోనూ మెప్పిస్తున్న సంయుక్త రాబోయే సినిమాలతో బాక్సాఫీస్ వద్ద మళ్ళీ మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతోంది. ఆ విశేషాలు చూద్దాం .. సంయుక్త మీనన్ తన లేటెస్ట్ ఫోటోషూట్‌కు సంబంధించిన ఫోటోలను షేర్ చేస్తూ "Xల్ ష్ట్రవ ఝుఎఅఅస్త్ర......" అంటూ క్రేజీ క్యాప్షన్ ఇచ్చింది. ఈ ఫోటోల్లో ఆమె లుక్స్ చాలా డిఫరెంట్‌గా, ఎంతో గ్లామరస్‌గా ఉన్నాయి. జస్ట్ బాట్ రూబ్ తో మెరిసిపోతూ, తన మత్తెక్కించే కళ్లతో ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తోంది. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు "బ్యూటీ విత్ సింపుల్", "టాలీవుడ్ క్వీన్" అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. ఆమె ఫిట్‌నెస్ మరియు స్టైలింగ్ ఇప్పుడున్న హీరోయిన్లలో ఆమెను స్పెషల్‌గా నిలబెడుతున్నాయి. గతేడాది నందమూరి బాలకృష్ణ సరసన 'అఖండ 2' వంటి భారీ ప్రాజెక్టులో నటించి అందరి దృష్టిని ఆకర్షించింది సంయుక్త. ఈ సినిమాలో తన నటనతో పాటు స్క్రీన్ ప్రెజెన్స్‌తోనూ మార్కులు కొట్టేసింది. టాలీవుడ్‌లో అడుగుపెట్టినప్పటి నుండి భీమ్లా నాయక్, బింబిసార, సార్, విరూపాక్ష వంటి హిట్లతో అలాగే ఈ ఏడాది సంక్రాంతి కి నారి నారి నడుమ మురారి తో హిట్ కొట్టి లక్కీ హ్యాండ్ అని ప్రూవ్ చేసుకుంది. పెద్ద సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంటూ టాప్ హీరోయిన్ రేసులోకి దూసుకుపోతోంది.

# ఝూలేలాల్ జీ జయంతి వేడుకలు ఘనంగా

**సింధీ సమాజానికి ప్రత్యేక గుర్తింపు: బండి సంజయ్**



కరీంనగర్, మార్చి 18: సింధీ సమాజం భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా ప్రాచీన, సాంస్కృతికంగా సమృద్ధి చెందిన సమాజమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. సింధీల ఆరాధ్య దైవం ఝూలేలాల్ జయంతి సందర్భంగా కరీంనగర్‌లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. గాంధీ రోడ్ వైశ్య భవన్ సమీపంలో జరిగిన కార్యక్రమంలో సింధీ యువకులు, మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేయగా, వారితో కలిసి మంత్రి పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీలో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలుగు వారికి ఉగాది పండుగ ఎంత ముఖ్యమో, సింధీ సమాజానికి "చేటీ చంద్" పర్వదినం అంతే ప్రాధాన్యత కలిగినదని అన్నారు. ఝూలేలాల్ జీ జీవితం ధైర్యం, ఐక్యత, మానవత్వానికి ప్రతీకగా నిలిచిందని తెలిపారు. దేశ విభజన సమయంలో సింధీ సమాజం తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నప్పటికీ, తమ సంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రత్యేక గుర్తింపును సాధించారని కొనియాడారు. వ్యాపార, పారిశ్రామిక, సేవా రంగాల్లో సింధీలు ముందంజలో ఉన్నారని చెప్పారు. సింధీ సమాజం ఝూలేలాల్ జీ బాటలో నడుస్తూ సమాజానికి మరింత సేవ చేయాలని, అవసరమైన వారికి అండగా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు.

# రేవంత్‌పై బండి సంజయ్ తీవ్ర విమర్శలు

**డ్రగ్స్, కాళేశ్వరం, బడ్జెట్ అంశాలపై ప్రశ్నల వర్షం**



కరీంనగర్, మార్చి 18: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో స్పందించారు. బీఆర్‌ఎస్‌తో కుమ్మక్కయ్యారని చేసిన ఆరోపణలను ఖండిస్తూ పలు ప్రశ్నలు లేవనెత్తారు. కరీంనగర్‌లోని మమత థియేటర్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి 'దురంధర్--2' సినిమా వీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, డ్రగ్స్ కేసు, ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి వంటి అంశాలపై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించారు. డ్రగ్స్ కేసులో అసలు సూత్రధారులను ఎందుకు అరెస్ట్ చేయలేదని, అకున్ సబర్వాల్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పి, కేవలం రూ.9 వేల కోట్లకే విచారణ పరిమితం చేయడం ఎందుకని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు తాను, బీజేపీ కార్యకర్తలు పోరాటాలు చేసి జైలుకెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్ర బడ్జెట్‌పై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో అంకెల ఆర్భాటం తప్ప ప్రజలకు ఉపయోగపడే అంశాలు లేవని ఎద్దేవా చేశారు. రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, విద్యారంగానికి తగిన నిధులు కేటాయించలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీల అమలుపై స్పష్టత లేదని, బడ్జెట్‌తోనే వాటికి ముగింపు పలికినట్లైందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం అప్పుల భారం పెరుగుతోందని, ప్రభుత్వం ఆర్థిక నిర్వహణలో విఫలమవుతోందని ఆరోపించారు. ప్రజల సమస్యలపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## చెత్త సేకరణలో ప్రజల భాగస్వామ్యం అవసరం

**పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య ప్రాప్తి**

**మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి**



హుస్నాబాద్,జనత న్యూస్: పట్టణాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇళ్ల వద్దే తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని చైర్‌పర్సన్ దండి లక్ష్మి సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఆరో వార్డులో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా చెత్త విభజనపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రజలు చెత్తను రోడ్లపై, డ్రైనేజీ కాలువల్లో వేయకూడదని, తడి చెత్తతో ఎరువు తయారు చేస్తామని, పొడి చెత్తను రీసైక్లింగ్ కేంద్రాలకు తరలిస్తామని వివరించారు. ఇంటి వద్ద ఖాళీ స్థలం ఉన్న వారు హోమ్ కంపోస్టింగ్ ద్వారా ఎరువు తయారు చేసుకుని మొక్కలకు వాడుకోవాలని కోరారు. ముఖ్యంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిగా మానుకోవాలని, ఇంటి చుట్టూ ఉన్న పాత టైర్లు, కొబ్బరి బొండాలు, పాత కుండల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని హితవు పలికారు. నిల్వ నీటి వల్ల దోమలు ప్రబలి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అనంతరం వార్డులో 'డ్రైడే - ఫ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహించి, వీధుల్లో బ్లీచింగ్ చల్లించడంతో పాటు దోమల నివారణ మందును స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ సంపత్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, మాజీ ఎంపీపీ అకుల వెంకన్న, బసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్, జవాన్ సారయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయానికి భూమి పూజ




చిగురుమామిడి,జనత న్యూస్: మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బరిగెలపల్లి లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆలయం నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఇట్టి భూమి పూజ కార్యక్రమానికి మూడు గ్రామాల సర్పంచ్ లు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . అదే విధంగా అతిధులు సన్నీల కవిత వెంకటేష్ మాట్లాడుతు...ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ప్రత్యేక భూమి పూజ కార్యక్రమానికి కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తుల మధ్య వేద మంత్రోచ్చరణల మధ్య ఈ పవిత్ర కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషం ఇట్టి ఆలయానికి గ్రామ పెద్దల సహాయ సహకారాల తో ఆలయాన్ని సంవత్సరకాలం లో పూర్తి చేసుకోవాలని అన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఆలయ కమిటీ అధ్యక్షులు బరిగెల వెంకటయ్య చిన్న కొమురయ్య, సర్పంచ్ లు సన్నీల కవిత వెంకటేష్, గునుకుల మధుసూదన్ రెడ్డి, కటం సంపత్ రెడ్డి, ముదిరాజ్ సంఘం సొసైటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, కార్యదర్శి కూన ముత్తయ్య, వార్డు సభ్యులు మంద శ్రీనివాస్, వెంకటేశం గౌడ్, కమిటీ సభ్యులు , గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టబద్ధ దత్తతకు ప్రోత్సాహం.. కలెక్టర్ చేతుల మీదుగా శిశువు దత్తత



కరీంనగర్, మార్చి 20: పిల్లలు లేని దంపతులకు చట్టబద్ధ దత్తత ద్వారా ఒక సంవత్సరం వయస్సు గల బాలికను కలెక్టర్ చిత్రా మిశ్రా చేతుల మీదుగా దత్తత ఇచ్చారు. శుక్రవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ -- మిషన్ వాత్సల్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్‌కు చెందిన పిల్లలు లేని దంపతులు తమ రక్త సంబంధీకుల నుండి చట్టపరమైన ప్రక్రియలతో శిశువును దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు లేని దంపతులు తప్పనిసరిగా చట్టబద్ధమైన దత్తతను మాత్రమే స్వీకరించాలని సూచించారు. దత్తత ప్రక్రియలో పారదర్శకత, చట్టబద్ధత చాలా ముఖ్యమని పేర్కొన్నారు. రక్త సంబంధీకుల నుండి లేదా ఇతర మార్గాల్లో దత్తత తీసుకోవాలనుకునే వారు జిల్లా పరిషత్‌లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి దుర్దాన పర్వీన్, ఎల్‌పిఓ రాజు, ఎం. రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం విజయవంతం చేయాలి: అదనపు కలెక్టర్

కరీంనగర్, మార్చి 20: జిల్లాలో బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. విద్య, ఆరోగ్య, మహిళా సంక్షేమ, డిఆర్డిఏ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో కరీంనగర్ మాతా శిశు ఆసుపత్రి, జమ్మికుంట, హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రుల్లో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. ఈ ఆసుపత్రులకు సమీపంలోని పాఠశాలల్లో 14 సంవత్సరాలు నిండిన బాలికలకు టీకాలు వేయించాలని ఆదేశించారు. అర్హులైన విద్యార్థినుల జాబితాను సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. నిర్దిష్ట తేదీల ప్రకారం వ్యాక్సినేషన్ నిర్వహించాలని, స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీ సిబ్బంది ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, ఎస్సీ సంక్షేమ శాఖ డీడీ నాగలేశ్వర్, ఆర్‌ఎంఓ నవీన తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి నరసింహ స్వామి జాతర వేలం



జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్రంలో గుట్టపై కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవం 2026 సంవత్సరానికి గాను , గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం వివిధ దుకాణాల సముదాయాలకు వేలం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్ యాదవ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 1, కొబ్బరికాయలుఉ పూజా సామాగ్రి దుకాణ సముదాయానికి 2,56000 రూపాయలు సమకూరగా ,2, లడ్డు ప్రసాదం పులిహోర 5,70,000 రు :, 3,తైబజార్ 13000 రు, 4, దైవ దర్శనం 2,36,000 రు, 5,పుట్నాలు ఒ పేలాలు 1500 రు, 6, దివిటీలు 22000 రు, మొదలగు దుకాణాలకు వేలం వేయగా, గత సంవత్సరం కంటే 3, 02800రు అదనపు ఆదాయం సమకూరినట్లు తెలిపారు. కాగా జాతర ముఖ్య ఘట్టాలు స్వామి వారి కళ్యాణం మార్చి 29న, గుట్ట చుట్టూ బండ్లు తిరుగుట ఏప్రిల్ 2న, రథోత్సవం ఏప్రిల్ 3న రాత్రి శుక్రవారం, తెల్లవారితే ఏప్రిల్ 4న శనివారంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, ఆలయ ఈవో శ్రీధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బొల్లం శ్రీధర్ పెద్దన్న, ఉపసర్పంచ్ ధూమాల మహేష్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు నేమ్‌బోర్డ్ ఏర్పాటు చేసిన సర్పంచ్ దంపతులు



బెజ్జంకి, మార్చి 18 (జనత న్యూస్): మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ ముక్కిస కవిత--రత్నాకర్ రెడ్డి దంపతులు ప్రభుత్వ పాఠశాల ముఖద్వారానికి సొంత ఖర్చులతో పాఠశాల పేరుతో నేమ్‌బోర్డ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక విధంగా సేవ చేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయాన్ని ప్రభుత్వ పాఠశాలలకు అందించాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ దంపతుల ఈ చర్య యువతకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగాధర హరీష్, కార్యదర్శి అనుష, ప్రధానోపాధ్యాయులు ఎండి షాబుద్దీన్, ఉపాధ్యాయులు సునీత, వార్డు సభ్యులు ముక్కిస రమణారెడ్డి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి క్యాంప్ కార్యాలయానికి వెళ్తున్న ఆశా కార్యకర్తల అరెస్ట్



హుస్నాబాద్,జనత న్యూస్: ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా మంత్రుల కార్యాలయాలకు వినతిపత్రాలు అందజేయాలనే పిలుపు నేపథ్యంలో హుస్నాబాద్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం ఇవ్వాలని బయలుదేరిన ఆశా కార్యకర్తలను పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకుని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టుకు గురైన కార్యకర్తలకు బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆశా కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ నేతలు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లిఖార్జున్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్ మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలు గత రెండేళ్లుగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ స్పందన లేదని ఆరోపించారు. పోలీసులను అడ్డుగా పెట్టుకుని ఉద్యమాలను అణచివేయాలనుకోవడం తగదని హెచ్చరించారు.

రోజంతా గ్రామాల్లో సేవలందిస్తూ తక్కువ వేతనాలతో జీవిస్తున్న ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వెంటనే వారిని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వికాస్ యాదవ్, యాస శ్రీనివాస్, నాగయ్యతో పాటు ఆశా కార్యకర్తలు భాగ్య, వాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డులో మురుగు సమస్య తీవ్రం

**సమస్య పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు వేడుకోలు**



హుస్నాబాద్, జనత న్యూస్:హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు గణేష్‌నగర్‌లో డ్రైనేజీ సమస్య తీవ్రమైంది. గత మూడు నెలలుగా మురుగునీరు మోరీల్లోనే నిల్వ ఉండడంతో దుర్వాసన వ్యాపించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలువలు సక్రమంగా లేకపోవడంతో నివాసాల మధ్య నీరు నిలిచిపోతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల ఉధృతి పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల భయం నెలకొందని... సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని స్థానిక వాసులు కోరుతున్నారు.

# రాజస్థాన్ పర్యటనలో కరీంనగర్ మేయర్ దంపతులకు ఘన సత్కారం



కరీంనగర్, మార్చి 20: రాజస్థాన్ రాష్ట్ర పర్యటనలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, స్వర్ణలత దంపతులకు బీజేపీ రాజస్థాన్ రాష్ట్ర అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మదన్ రాథోర్ జైపూర్‌లో ఘనంగా సత్కరించారు. జైపూర్‌లోని బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మేయర్ దంపతులను అభినందించిన మదన్ రాథోర్, తెలంగాణలో కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయాన్ని ప్రశంసించారు. నగరపాలక సంస్థలో మొదటిసారిగా మేయర్ పదవిని దక్కించుకోవడం పార్టీకి గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, అలాగే బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీజేపీ రాజస్థాన్ అధికార ప్రతినిధి నవనీత్ రాజ్ పురోహిత్, రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి ప్రమోద్ వశిష్ఠ, రాష్ట్ర అధికార ప్రతినిధి నిమిష గౌర్ తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకం ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేయాలి




తిమ్మాపూర్, జనతా న్యూస్ : తిమ్మాపూర్ మండలం నేదునూర్ లో శిలాఫలకం ధ్వంసం చేసిన వారిపై వెంటనే కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. నేదునూర్ లో మహిళా సంఘ భవనం నిర్మాణం కోసం గత ప్రభుత్వంలో వేసిన శిలాఫలకాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండారి రమేష్ ధ్వంసం చేశాడని, అతనిపై వెంటనే కేసు నమోదు చేయాలని గ్రామ సర్పంచ్ కనుకం లక్ష్మీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి శుక్రవారం ఎల్ఎండీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. గురువారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గ్రామైక్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేయగా అక్కడ గతంలో వేసిన శిలాఫలకం ఉండగా చర్చ జరిగింది. అనంతరం అక్కడే ఉన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండారి రమేష్ శిలాఫలకాన్ని ధ్వంసం చేశారు. అధికారుల సమక్షంలో శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన రమేష్ పై కేసు నమోదు చేయాలని సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన అనంతరం ఎంపీడీవో. తహశీల్దార్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేశారు. అధికారులు చర్యలు తీసుకోకుంటే బీఆర్ఎస్ జిల్లా నాయకత్వంతో చర్చించిన తదుపరి కార్యాచరణ ఉంటుందని నాయకులు తెలిపారు. సర్పంచ్ వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, సర్పంచులు ఎలుక ఆంజనేయులు, అవుదుర్తి రాంకిషన్, గాండ్ల శ్రీనివాస్, తాట్ల తిరుపతి, దుర్గం శ్రీనివాస్, నాయకులు పాశం అశోక్ రెడ్డి, ల్యాగల వీరారెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, మాతంగి లక్ష్మణ్, కనుకం కొంరయ్య, వడ్లూరి శంకర్, ల్యాగల దేవేందర్ రెడ్డి, ఎడ్ల బుచ్చిరెడ్డి, సంగుపట్ల మల్లేశం, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ సైక్లింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**చైర్మన్‌గా కొనసాగుతున్న డా. వి. నరేందర్ రెడ్డి**



కరీంనగర్, మార్చి 18: కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని వావిలాలపల్లిలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అసోసియేషన్ చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సైక్లింగ్ క్రీడకు ప్రత్యేకత ఉన్నదని, దీనికి విస్తృత ప్రచారం అవసరమని తెలిపారు. కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు సాధించిందని, అనేక టోర్నమెంట్లు నిర్వహించి క్రీడా స్ఫూర్తిని పెంపొందించిందని చెప్పారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు డా. కెప్టెన్ బి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా చైతన్య కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపడతామని తెలిపారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తూ వివిధ స్థాయిలలో పోటీలను నిర్వహిస్తామని చెప్పారు. ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆనందదాయకమని తెలిపారు. ఈ ఎన్నికలకు రాష్ట్ర పరిశీలకుడు ఏ. కిషన్, జిల్లా యువజన క్రీడ విభాగం ప్రతినిధి పవన్, ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధి జనార్దన్ రెడ్డి పరిశీలకులుగా, టి. రమేష్ రెడ్డి రిటర్నింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా డా. కెప్టెన్ బి. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సురభి వేణుగోపాల్, కోశాధికారిగా విజగదీశ్వర చారి, ఉపాధ్యక్షులుగా ఎం. అరవింద్, ఎస్. రాజయ్య, ఎస్. అనుదీప్, సంయుక్త కార్యదర్శులుగా ఎస్. ఇంద్రవేశ్, వీ. రమేష్, జై నరేష్ తదితరులు ఎన్నికయ్యారు. అసోసియేషన్‌కు డా. బంగారు స్వామి, ఎస్. కోదండరాములు ప్యాట్రన్స్‌గా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించి, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి నూతన విశ్రాంతి గది ప్రారంభం



కరీంనగర్, మార్చి 20: పోలీస్ సిబ్బంది సంక్షేమం, పనితీరు మెరుగుదల దృష్ట్యా కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన విశ్రాంతి గదిని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రారంభించారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ, నిరంతరం విధుల్లో ఉండే పోలీస్ సిబ్బందికి మానసిక ప్రశాంతత, శారీరక విశ్రాంతి ఎంతో అవసరమని తెలిపారు. సిబ్బంది ఆరోగ్యం, సౌకర్యాల విషయంలో ఎలాంటి రాజీ పడబోమని, మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా వారి పనితీరు మరింత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని పోలీస్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలను ఆధునీకరించి, సిబ్బందికి మెరుగైన పని వాతావరణాన్ని కల్పించేందుకు శాఖ కట్టుబడి ఉందన్నారు. తగిన విశ్రాంతి తీసుకున్న అధికారులు అత్యవసర సమయాల్లో మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవ చేయగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, రూరల్ ఏసీపీ విజయకుమార్, ట్రాఫిక్ ఏసీపీ వెంకటస్వామి, రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, ఎస్సైలు నరేష్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కవులు సమాజానికి మార్గదర్శకులు కావాలి: డిప్యూటీ మేయర్ సునీల్ రావు




కరీంనగర్, మార్చి 20: కవులు, రచయితలు సమాజానికి దిశా దశ చూపిస్తూ మార్గదర్శకులుగా నిలవాలని డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు అన్నారు. శుక్రవారం సమైక్య సాహితీ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక భగవతి పాఠశాలలో నిర్వహించిన డింగరి నరహరి ఆచార్య పుస్తకాల ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం “మథనం” పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు భాషపై ప్రేమ పెంచుకుని మంచి రచయితలుగా ఎదగాలని సూచించారు. రచయిత డింగరి నరహరి ఆచార్య తనకు తెలుగు బోధించిన గురువని, గురువు ప్రభావం శిష్యులపై ఎప్పటికీ ఉంటుందని పేర్కొన్నారు. వృద్ధాప్యంలో కూడా సాహిత్య సృజన కొనసాగించడం ఆయన గొప్పతనమని ప్రశంసించారు. మరో పుస్తకం “ఉజ్జీవనం”ను భగవతి రమణారావు ఆవిష్కరించి మాట్లాడారు. పిల్లలు పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన మాడిశెట్టి గోపాల్ సాహితీ సేవ సమాజ అభ్యున్నతికి దోహదం చేస్తుందని తెలిపారు. పుస్తకాలపై సమీక్షలు రామక విఠల శర్మ, ఏ గజేందర్ రెడ్డి చేశారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గంద్ర లక్ష్మణరావు మాట్లాడుతూ సాహిత్యం మనసును చైతన్యవంతం చేస్తుందని అన్నారు. రచయిత డింగరి నరహరి ఆచార్య మాట్లాడుతూ పుస్తక పఠనం, రచనలే తన ఆరోగ్య రహస్యమని తెలిపారు. ఈ సందర్భంగా రచయితను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కవులు, రచయితలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంస్కృతి పరిరక్షణతో ఆర్ఎస్ఎస్ వందేళ్ల ప్రయాణం: లక్ష్మణరావు




కరీంనగర్, మార్చి 18: భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు, ధర్మ పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వందేళ్లుగా సేవలందిస్తోందని విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణరావు తెలిపారు. నగరంలోని రెవెన్యూ గార్డెన్స్‌లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పరమపూజనీయ డాక్టర్ హెడ్గేవార్ జయంతి, ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన లక్ష్మణరావు మాట్లాడుతూ డాక్టర్ హెడ్గేవార్‌ను యుగ ద్రష్టగా అభివర్ణించారు. భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి దేశానికి మార్గదర్శకత్వం చూపిన మహనీయుడని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ జాతీయవాద భావన బలపడాలనే లక్ష్యంతో 1925లో ఆర్ఎస్ఎస్‌ను స్థాపించారని తెలిపారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన ఈ సంస్థ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఎదిగిందన్నారు. దేశంలో ఐక్యత, జాతీయ భావనలతోనే అభివృద్ధి సాధ్యమని, ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు వివిధ రంగాల్లో దేశహితానికి సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోటా విద్యాసంస్థల చైర్మన్ దబ్బేట అంజి రెడ్డి మాట్లాడుతూ స్వయంసేవకులు సమాజ సేవలో నిబద్ధతతో పనిచేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఉగాది ఉత్సవాల్లో భాగంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ సంఘచాలక్ చక్రవర్థుల రమణాచార్యులు, జిల్లా సంఘచాలక్ దుర్శెట్టి నిరంజనాచారి, నగర సంఘచాలక్ హన్మాండ్ల శ్రీనివాసరెడ్డి, స్వయంసేవకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖకు నిధుల లేమిపై జనసేన ఆగ్రహం



కరీంనగర్, మార్చి 18: రాష్ట్ర బడ్జెట్‌లో దేవాదాయ శాఖకు నిధులు కేటాయించకపోవడాన్ని జనసేన పార్టీ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హిందూ దేవాలయాల నుండి వచ్చే ఆదాయాన్ని మైనారిటీ శాఖకు మళ్లించడం సిగ్గుచేటని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మైనారిటీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూనే దేవాదాయ శాఖను పూర్తిగా విస్మరించడం బాధాకరమన్నారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మైనారిటీ సంక్షేమానికి రూ.3769 కోట్లు కేటాయించగా, దేవాదాయ శాఖకు నిధులు లేకపోవడం హిందూ దేవాలయాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూపుతోందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ధూపదీప నైవేద్యాలకు కూడా నోచుకోని అనేక దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వానికి ఆదాయం తీసుకువచ్చే దేవాలయాలను పక్కనబెట్టి, ఇతర మతాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించడం ఓటు బ్యాంకు రాజకీయాలేనని ఆరోపించారు. దేవాదాయ శాఖకు నిధులు కేటాయించే వరకు భక్తులు దేవాలయ హుండీల్లో కానుకలు వేయడాన్ని పునఃపరిశీలించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ప్రజలు గమనించాలని కోరారు.

## విద్యారంగానికి తక్కువ నిధులు..

**ప్రభుత్వం వైఖరిపై ఏఐఎస్ఎఫ్ ఆగ్రహం**



కరీంనగర్, మార్చి 20: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ విమర్శించారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, విద్యారంగంపై ప్రభుత్వం చిత్తశుద్ధి లేకపోవడం బడ్జెట్ కేటాయింపుల ద్వారా స్పష్టమవుతోందన్నారు. మొత్తం బడ్జెట్‌లో విద్యకు కేవలం 8.22 శాతం మాత్రమే కేటాయించడం విద్యార్థి వ్యతిరేక విధానమని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కనీసం 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాట తప్పిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, తగిన నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. ఉన్నత విద్యాసంస్థలకు సరిపడ నిధులు ఇవ్వకపోవడం వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటాయని తెలిపారు. గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, కస్తూరిబా పాఠశాలల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడం విచారకరమన్నారు. విద్యా రంగ అభివృద్ధికి కంటే ఇతర కార్యక్రమాలకు అధిక నిధులు కేటాయించడం వల్ల విద్యా వ్యవస్థ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించి, బడ్జెట్‌లో విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com